


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:232 బుధవారం 15-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# దేశంలో తొలి ఏఐ డేటా హబ్ ప్రకటించిన గూగుల్

- విశాఖకు 15 బిలియన్ డార్ల భారీ పెట్టుబడి
- అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు నిర్ణయం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్
- దేశంలో మొదటి గిగావాట్ స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం గర్వకారణమన్న సీఎం చంద్రబాబు
- భారత డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ కు ఇది సరికొత్త అధ్యాయమన్న ముఖ్యమంత్రి
- డేటా సెంటర్ ఏర్పాటు పై ఎక్స్ వేదికగా ప్రకటించిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్.
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ




**ఢిల్లీ, అక్టోబర్ 14 , లక్ష్యం న్యూస్**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఆంధ్రప్రదేశ్ సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రపంచాన్ని శాసిస్తున్న డేటా, ఏఐ లాంటి రంగాల్లో విశాఖ నగరం కేంద్ర బిందువు కానుంది. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖ వేదికగా భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్ ను విశాలో ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. ఈమేరకు ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం రానున్న ఐదేళ్ల కాలంలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ" వచ్చే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని గూగుల్ నిర్ణయించడం సంతోషం కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ పెట్టుబడి భారత డిజిటల్ ట్రాన్ఫ్సర్మేషన్ లో ఒక కొత్త అధ్యాయం. దేశంలో మొదటి గిగావాట్-స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం ఏపీకి గర్వకారణం. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటాల సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని భారత్ వేగంగా అందిపుచ్చుకుంటుంది. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను ప్రతీ కుటుంబానికీ దగ్గర చేసేలా ప్రయత్నిస్తాం. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ దశ మారింది. ఇప్పుడు విశాఖలో ఏఐ డేటా హబ్ రాకతో ఏపీ దశ మారుతుంది. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు గురించి చెప్పగానే ఆయన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్లోబల్ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించే విషయమై ఆలోచన చేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు. ఇంతటి భారీ పెట్టుబడిని ఏపీకి తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించిన ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

### డేటా సెంటర్ పాలసీతో ఏపీకి అతిపెద్ద గూగుల్ ఏఐ డేటా హబ్

విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ కెపాసిటీ, సబ్ సీ గేట్ వే సహా భారీ స్థాయి ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. దేశ ప్రగతిలో ఈ పెట్టుబడి, ఏఐ డేటా సెంటర్ కీలకంగా మారబోతున్నట్టు సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీతో మాట్లాడినట్టు సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఈ ట్వీట్ పై స్పందించిన ప్రధాని మోదీ విశాఖ నగరంలో గూగుల్ ఏఐ డేటా హబ్ ద్వారా టెక్నాలజీ అందరికీ చేరువ అవుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా భారత నిర్మాణంలో ఈ ఐటీ మౌలిక సదుపాయం కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. ఇక భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు ఈ ప్రాజెక్టుతో వివిధ రంగాలకు అవసరమైన సేవలు అందుతాయన్నారు. ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశ ప్రగతిలో అత్యంత కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. విజనరీ నేతలు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వారి ఆలోచనలు తీసుకువచ్చిన విధానాల వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అయ్యిందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇది సాధ్యం కేంద్రంలోనూ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఈ తరహా సుపరిపాలన ఉందని తెలిపారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నాయని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. దేశంలో డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. ఏఐ డేటా హబ్ ఏర్పాటుతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా విశాఖ మారుతుందని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వ్యాఖ్యానించారు. ఈ డేటా సెంటర్ ద్వారా వివిధ సంస్థలకు సరైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. భారత్ తో పాటు వివిధ దేశాలను అనుసంధానించేందుకు విశాఖలోని డేటా హబ్ వేదిక అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు , గూగుల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### విశాఖ నుంచే ప్రపంచ దేశాలకు అనుసంధానం

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్ , యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్ల కంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలు అందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది.

రాష్ట్ర గ్రామీణ ముఖచిత్రం

# మారేలా పల్లె పండగ 2.0

- పల్లెల్లో పట్టణ స్థాయి అభివృద్ధికి బాటలు వేసేలా ప్రణాళికలు
- పల్లె పండగ 2.0 సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు దిశానిర్దేశం



**అమరావతి,అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగించేలా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉండాలని ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖచిత్రం సంపూర్ణంగా మారేలా ఈ ప్రణాళికలు ఉండాలని తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో త్వరలో ప్రారంభం కానున్న పల్లె పండుగ 2.0పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రహదారుల అభివృద్ధి, నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులు, గోశాలలు, మ్యాజిక్ డ్రైయిన్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఒ.ఎస్.డి. వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ బాలు నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తిరుపతి, విశాఖపట్నంలను గుర్తించండి




**ఉదయ్ పూర్: లక్ష్యం న్యూస్**

దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ మారియట్ హోటల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరుగుతున్న సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మిషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతి లను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాదిస్తున్నామని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబింపజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పేరా సముద్రతీర, మెరైన్ గమ్యస్థానం గా విశాఖ,అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ చారిత్రాత్మక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నాన న్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2024%-%29 నూతన పర్యాటక విధానం ప్రకటించిందని తద్వారా సమగ్ర, పెట్టుబడి-ఆధారిత విధానాన్ని అవలంబిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గడిచిన 15 నెలల్లో దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పాటు తాజ్, ఐటీసీ, ఒబెరాయ్, హిల్టన్, లెమన్ ట్రీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లతో కూడిన 21 హోటల్ మరియు రిసార్ట్ ప్రాజెక్టులను ఏపీకి వచ్చేలా ఆకర్షించామన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం - హెూం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,అక్టోబర్ 14:-లక్ష్యం న్యూస్**

గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ఎంతో గర్వకారణమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలవనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతం ప్రపంచ పటంలో గుర్తింపు పొందబోతోందని, ఈ కేంద్రం ద్వారా సుమారు 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి అని పేర్కొన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అభివృద్ధికి బాటలు వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ సమయంలో మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఇప్పుడు విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో చంద్రబాబు దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. గూగుల్‌ను విశాఖకు తీసుకురావడం పెద్ద విజయం అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర వాసిగా ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని, విశాఖను ఐటీ హబ్‌గా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి.

- హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము.
- వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం.
- సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు.
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.



**కర్నూలు. లక్ష్యం న్యూస్**

హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని కృష్ణాజలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారాయన. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు కృష్ణాజలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్నీ 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన హంద్రీనీవాకు రూ 3,850 కోట్ల రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్లు కృష్ణమ్మ జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివర్ణించారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్కడున్న కలెక్టర్లు, తహసిల్దార్లు, వీఆర్వోలు వరకు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆయన స్పష్టం చేశారు.ఈ ఆనంద సమయంలో రాయలసీమ ప్రజలు గత ప్రభుత్వ పనితీరుకు, కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో సినిమా సెట్టింగులు, అద్దె ట్యాంకర్లు, అద్దె గేట్లు, బెంగళూరు నుంచి పూలు తెప్పించి నీటి వనరుల ప్రారంభోత్సవాలు నిర్వహించిన సంగతి, జగన్ హెలికాప్టర్ ఎక్కే సమయానికి ఆ నీరు ఆవిరి అయిపోయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేశాడని రామానాయుడు విమర్శించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వాస్తవాలన్నీ ప్రజలు కళ్ళారా చూసే విధంగా ఈ ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉన్న సంగతి గమనించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు రెండోదశగా మడకశిర బ్రాంచ్ కాలువ పనులు అన్నీ పూర్తి చేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజవర్గాలకు నీరుస్తామన్నారు.

వైయస్‌ఆర్‌సీపీని సంస్థాగతంగా

# బలోపేతం చేద్దాం



**తాడేపల్లి: లక్ష్యం న్యూస్**

వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దామని వైయస్‌ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కా ర్యదర్శులు (పార్లమెంట్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి, పూడి శ్రీహరి, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. పార్టీ పదవులను ఒక బాధ్యతగా భావించి చిత్తశుద్దితో పనిచేయాలని, ఉత్సాహంగా పనిచేసే వారిని గుర్తించి పార్టీ కమిటీలలో ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. %-%నకిలీ మద్యంపై చంద్రబాబు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు, చంద్రబాబు పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా. చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొందాం- అని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులుగా మీకు ఇచ్చిన పదవులు అంటే ఒక జవాబుదారీతనం, పరిధి ఉండాలని మన నాయకుడు జగన్ గారు ఆలోచించి మీకు ఈ బాధ్యతలు అప్పగించారు. మీరు పార్టీ కేంద్ర కార్యాలయం, రీజనల్‌కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే సపోర్ట్ సిస్టమ్‌లో మీరు కీలకంగా ఉంటారు. వైయస్‌ఆర్‌సీపీలో లక్షలాది మంది క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలు ఉన్నారు, పార్టీని అభిమానించే కోట్లాది మంది ప్రజలు ఉన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఉవ్వెత్తున ఎగిసి పడి మనం పోరాటాలు చేస్తున్నాం. సమర్ధవంతంగా పనిచేసే వారిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించి ముందుకెళుతున్నాం. చంద్రబాబు గ్యాంగ్ బరితెగించి అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు, దానిని ధీటుగా ఎదుర్కొందాం. మనం సంస్థాగతంగా బలోపేతం అయినప్పుడే ఇవన్నీ ధీటుగా ఎదుర్కోగలుగుతాం. గ్రామాలు, వార్డులలో కమిటీల నియామకంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టినప్పుడే మనం అనుకున్న ఫలితాలు సాధించగలుగుతాం. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలి, ప్రతి అనుబంధ విభాగం క్రియాశీలకంగా పనిచేయాలి, మీరంతా కీలక బాధ్యతల్లో ఉన్నారు కాబట్టి తగిన విధంగా పనిచేయాల్సి ఉంది. నియోజకవర్గంకు పార్టీ కేంద్ర కార్యాలయానికి మీరు కళ్ళు చెవులులా పనిచేయాలి. ఇందుకు అవసరమైన యాప్‌ను కూడా సిద్ధం చేశాం. డేటా ప్రొఫైలింగ్ జరుగుతుంది. మీకు అప్పగించిన బాధ్యతలు పూర్తిస్థాయిలో చిత్తశుద్ధిగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలి.

# సంపాదకీయం

## పాకిస్తాన్ 4 ముక్కలేనా...

**అఫ్ఘానిస్థాన్ హెచ్చరికలు, గాజా వివాదం, బలూచిస్థాన్‌లో తిరుగుబాటు, ఆర్థికంగా కుదేలు కావడం వంటి వాటితో ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. నలువైపులా సవాళ్లతో సతమతమవుతున్న పాక్ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అఫ్ఘానిస్థాన్ నుంచి వస్తున్న హెచ్చరికలు ఒక వైపు, మరోవైపు గాజా ఒప్పందానికి మద్దతు పలకడంపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాక్‌లో వేర్పాటువాద ఉద్యమాలు పెరుగుతున్నాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. ఈ పరిస్థితులకు తోడు, “పక్కలో బల్లెం”లా మారిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రోజుకో దాడితో పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొడుతోంది. బలూచిస్థాన్‌లో నిరంతరం కొనసాగుతున్న ఈ తిరుగుబాటు దేశ భద్రతకు పెను సవాలుగా మారింది. అంతేకాకుండా, పాకిస్థాన్ సొంత గడ్డపైనే అనేక ప్రాంతాలలో వేర్పాటువాద ఉద్యమాలు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి.కిస్తాన్ లోని పలు కీలక నగరాల్లో ప్రస్తుతం తీవ్ర హింస చెలరేగుతోంది. గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఎఒఖ సంస్థ చేపట్టిన భారీ ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్, క్వెట్టాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. లాహోర్ నగరంలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అఫ్గానిస్తాన్ తూర్పు కునార్ ప్రావిన్స్‌లోని డ్యూరాండ్ లైన్ వెంబడి, పక్టియా, దక్షిణ హెల్మండ్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు జరిగాయని తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందితాలిబాన్ దళాలు తేలిక నుంచి భారీ ఆయుధాలతో దాడి చేశాయని, ఇది ఇరుపక్షాల మధ్య తీవ్రమైన పోరాటానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.అఫ్గానిస్తాన్ నుంచి జరిగిన దాడులను పాకిస్తాన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. బలూచిస్థాన్ లోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రల్, బారామ్ చాహ్ వంటి ప్రదేశాలపై ఎలాంటి కవ్వింపులు లేకపోయినా తాలిబాన్ దళాలు కాల్పులు జరిపాయని తెలిపాయి.సరిహద్దుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్తాన్ లోని కుర్రం జిల్లాకు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, ఇరువైపులా భారీ ఆయుధాలతో కాల్పులు జరుగుతున్నాయని, ఇప్పటిదాకా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు.పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. ఃఒం వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై ఃఒం దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఃఒం ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. “పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు..” అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, పాకిస్థాన్ త్వరలో అనేక ముక్కలుగా విడిపోనుందా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలు పాకిస్థాన్ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను పాకిస్థాన్ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందో, భవిష్యత్తులో ఈ దేశం ఏ దిశగా పయనిస్తుందో?**


## ముంచుకొస్తున్న మరో మహమ్మారి

**టోక్యో, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**


కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది.ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతానికి ఇది జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఇది సీజనల్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారి ఇది ప్రధానంగా ఊ3ఔ2 అనే జాతి వల్ల వస్తుంది, దీనిని అధ్యయనం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు ఇది కచ్చితంగా ఒక హెచ్చరిక అని అంటున్నారు. అందువల్ల నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు.

## భారతదేశ మిస్సైల్ మ్యాన్ మన అబ్దుల్ కలాం

### -నేడు ఆయన జయంతి




భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఈయన పూర్తి పేరు.. డాక్టర్ అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలామ్. ఈయన 1931, అక్టోబర్ 15వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు అషియమ్మ జైనుల్లాబ్దీన్, జైనుల్లాబ్దీన్ మరకయార్. ఓ మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో పుట్టిన ఆయన 1958లో మద్రాస్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ఎం) నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పుచ్చుకున్నారు. పట్టభద్రుడైన తర్వాత ఆయన భారతదేశపు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఒ)లో ఒక విఫలమైన హోవర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు మీద పనిచేయడానికి చేరారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరారు. అక్కడ ఆయన ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారతదేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్ఎల్ వి-ఎఎఎ)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు “మిస్సైల్ మాన్” అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-ఎఎ అణుపరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడంజరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈయనకు భారతదేశ అత్యున్నత పురస్కారాలైన పద్మ భూషణ్ (1981), పద్మ విభూషణ్ (1990), భారతరత్న (1997)లు వరించాయి. అలాగే, దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో కనీసం 30వరకు యూనివర్సిటీలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగుపెట్టారు. ఈయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాంపై వామపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా 87-ఏళ్ళ లక్ష్మీ సెహగల్ పోటీ చేశారు. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తారు. “ప్రజలు.. తమ భార్యాపిల్లలకు తమ పిల్లల పిల్లలకూ ఆస్తులు సంపాదించి పెట్టడం కోసమే అవినీతిపరులౌతారు” అంటూ ఆయన బ్రహ్మచర్యాన్ని స్వీకరించారు. ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లిమూ పెళ్ళి చేసుకోవాలి. కానీ, కలాం ఖురాన్‌తో పాటు, భగవద్గీతను కూడా చదువుతారు. మతఘర్షణలను నిరసించే శాంతికాముకుడిగా పేరుగడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం జూలై 27, 2015 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యారు. షిల్లాంగ్‌లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయారు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలాంను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలాం కన్నుమూశారు. అప్పటికి ఆయన వయస్సు 84 సంవత్సరాలు.




## నేడు ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం ప్రతి సంవత్సరం అబ్దుల్ కలాం జయంతి రోజైన అక్టోబర్ 15న నిర్వహిస్తారు. 2015లో ఐక్యరాజ్య సమితి అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా ప్రకటించింది.భారతదేశపు క్షిపణి శాస్త్రవేత్త, 11వ భారత రాష్ట్రపతి అయిన ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 2015, జులై 27న మరణించాడు. ఆ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అబ్దుల్ కలామ్ కు ఘన నివాళి అర్పించింది. అత్యున్నత రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పుడు కలాం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని నింపడానికి ప్రయత్నం చేశాడనీ, భారత రాష్ట్రపతిగా ప్రపంచ శాంతి కోసం పరితపించారని ఐక్యరాజ్యసమితి కొనియాడుతూ అబ్దుల్ కలాం జయంతి రోజైన అక్టోబర్ 15ను ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్ణయించింది.

## హైదరాబాద్ టూ శ్రీశైలంగా వయా నల్లమల హెలి టూరిజం...

**హైదరాబాద్, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

తెలంగాణ పర్యాటక రంగానికి కొత్త ఉత్సాహం రానుంది. రాష్ట్ర ప్రభుత్వం హెలీ టూరిజానికి శ్రీకారం చుట్టింది. మొదటి దశలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభించేందుకు పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే పర్యాటక శాఖ ప్రైవేట్ భాగస్వామ్యంతో కలిసి హెలికాప్టర్ సేవలను ప్రారంభించనుంది. ‘ఈజ్ మై ట్రిప్’ వంటి ప్రముఖ సంస్థలతో చర్చలు ఇప్పటికే పూర్తి అయ్యాయి. మొదట వారాంతాల్లో సేవలు నడిపి, ప్రజల ఆదరణ బట్టి సేవలను విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త రూపురేఖలు రానున్నాయని అధికారులు చెబుతున్నారు.ఈ సేవలు హైదరాబాద్- శ్రీశైలం మధ్య అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్ నల్లమల అడవులు, సోమశిల, అమరగిరి వంటి ప్రాంతాల అందాలను పై నుంచి చూపిస్తూ శ్రీశైలం చేరుకునేలా రూట్ ప్లాన్ సిద్ధం చేశారు. శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నందున, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నారు .ప్రస్తుతం హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు నుంచి ఆరు గంటలు పడుతోంది. అయితే హెలికాప్టర్ ద్వారా ప్రయాణిస్తే కేవలం గంటలోపే గమ్యం చేరుకోవచ్చు. దీంతో ఉద్యోగులు, కుటుంబాలు, అంతర్జాతీయ పర్యాటకులు వీకెండ్ ట్రిప్‌లకు సౌకర్యవంతంగా ఈ సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.ఒక్కో ట్రిప్ కు ఆరుగురు నుండి 8 మందిఒక్కో హెలికాప్టర్లో ఆరుగురు నుంచి ఎనిమిది మంది ప్రయాణించే సీటింగ్ సామర్థ్యం ఉంటుంది. పర్యాటక శాఖ ఈ టూర్‌ను రెండు నుంచి మూడు రోజుల ప్యాకేజీ రూపంలో రూపొందిస్తోంది. ఇందులో ప్రయాణం, దర్శనం, వసతి వంటి అన్ని సౌకర్యాలు ఉంటాయి. త్వరలోనే టికెట్ ధరలు ఖరారు చేసి, బుకింగ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్‌ను ప్రారంభించనుందిహెలీ టూరిజం విజయవంతమైతే, రెండవ దశలో వరంగల్, ములుగు జిల్లాల్లోని రామప్ప ఆలయం, లక్నవరం సరస్సు వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు కూడా హెలికాప్టర్ సర్వీసులను విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో తెలంగాణ పర్యాటకం దేశ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి నాటికి ప్రారంభమయ్యే ఈ హెలీ టూరిజం ప్రాజెక్ట్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తిరుపతి,

## విశాఖపట్నంలను గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి )

రూ.4,500 కోట్లతో ఈ ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 18,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టించామన్నారు. అంతేగాక గ్రామీణ,గిరిజన పర్యాటక సర్క్యూట్‌లలో 10,000 హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీకి ప్రత్యేకమైన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్) నమూనా ద్వారా పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధిని ఏకీకృతం చేస్తున్నామని తెలిపారు. తద్వారా స్థానిక సంఘాలు, వ్యాపారవేత్తలు, అంతర్జాతీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువచ్చి కలిసి పని చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు.2029 నాటికి పర్యాటక రంగం రాష్ట్ర జీవీఏలో వాటాను 4.6% నుండి 8%కు పెంచడం, 5 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించడం, 50,000 హోటళ్లను ఏర్పాటు చేసే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. అంతేగాక తిరుమల పవిత్ర కొండలను మొదలుకొని విశాఖపట్నం సముద్రతీరాల వరకు, పచ్చని అరకు లోయ నుండి గోదావరి బ్యాక్ వాటర్స్, అమరావతి బౌద్ధ వారసత్వ క్షేత్రాల వరకు పర్యాటకులకు ఆధ్యాత్మిక, తీరప్రాంత, పర్యావరణ, ఆరోగ్య, సాంస్కృతిక,సాహస పర్యాటక అనుభవాలు అందిస్తున్నామన్నారు. విశాఖకు నూతన పర్యాటక శోభ:మంత్రి కందుల దుర్గేష్విశాఖపట్నాన్ని భారతదేశపు తొలి ఓషనేరియం, మెరైన్ ఎక్స్‌పీరియన్స్ పార్క్‌గా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, క్రూయిజ్ టెర్మినల్, భీమిలి%-%రుషికొండ పర్యాటక కారిడార్‌ను ఒక శక్తివంతమైన తీరప్రాంత హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను కాన్ఫరెన్స్ లో వివరించారు. ఆధ్యాత్మిక విద్య, వెల్‌నెస్, సాంస్కృతిక కేంద్రంగా తిరుపతి:మంత్రి కందుల దుర్గేష్ తిరుపతిలో పవిత్ర కొండల అధ్యాత్మికతను విస్తరించే దిశగా, Spiritual Civilization Museum & Mythological Experience Park’ ను స్థాపించాలని యోచిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారతీయ నాగరికత కథను డిజిటల్ డోమ్స్, లైవ్ క్రాఫ్ట్ పెవిలియన్లు, “వాక్ ఆఫ్ ఫెయిత్” ప్రోమెనేడ్ ద్వారా తిరుమల పవిత్రతను కాపాడుతూనే అధ్యాత్మిక విద్య, వెల్‌నెస్ , సంస్కృతికి కేంద్రంగా నిలుపుతామన్నారు.భారతదేశ వైవిధ్యాన్ని, ప్రపంచస్థాయి పర్యాటక అనుభవాలను అందించేవి ఈ రెండు ప్రాజెక్టులు: మంత్రి కందుల దుర్గేష్ తీరప్రాంతం,ఆధ్యాత్మికం కలగవలసిన ఈ రెండు ప్రాజెక్టులు భారతదేశ వైవిధ్యాన్ని, ప్రపంచస్థాయి పర్యాటక అనుభవాలను సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని తెలుపుతాయని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు వివరించారు. ఈ రెండు గమ్యస్థానాల చుట్టూ హోటళ్లు, రిసార్ట్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, %వీ×జజు% మౌలిక సదుపాయాలను విస్తరించడానికి ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. విశాఖలో కన్వెన్షన్ సెంటర్లు, వాటర్‌ఫ్రంట్ రిసార్ట్‌లు, క్రూయిజ్ టెర్మినల్స్, సాహస అనుభవాలను సమన్వయం చేస్తూ విశాఖ నగరాన్ని వ్యాపార, విహారయాత్రలకు కేంద్రంగా నిలుపుతామన్నారు. అదే విధంగా తిరుపతిలో ఆధ్యాత్మికతను కొనసాగిస్తూ, ప్రపంచ స్థాయి వెడ్డింగ్, వెల్‌నెస్ , సాంస్కృతిక వేదికలు ఏర్పాటు చేసి భారతదేశపు అగ్రగ్రామి గమ్యస్థానంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు.ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ద్వారా ఆర్థిక వృద్ధిని వారసత్వ సంస్కృతితో, ప్రైవేట్ వ్యాపారాన్ని ప్రజల భాగస్వామ్యంతో, ఆధునిక సాంకేతికతను సాంప్రదాయ విలువలతో మిళితం చేస్తామని తెలిపారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ మద్దతుతో ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశపు ప్రముఖ పర్యాటక రాష్ట్రంగా మాత్రమే కాక, 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఒకటిగా నిలుపుతామని మంత్రి కందుల దుర్గేష్ ఘంటాపథంగా తెలిపారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం అద్భుత పురోగతి సాధిస్తుందని వెల్లడించారు.జాతీయ మిషన్ రూపకల్పనలో భాగంగా తాము ఏపీ పర్యాటక గమ్యస్థాన అభివృద్ధిపై దృష్టి పెడతామని టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట అన్నారు. చివరి మైలురాయి వరకు కనెక్టివిటీ, సౌకర్యాలు, సూచికలు, పారిశుధ్యం, ఎలక్ట్రిక్ వాహన రవాణా మరియు డిజిటల్ విజిటర్ సిస్టమ్స్‌ను మెరుగుపరుస్తుందని తాము భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అవసరమైన ల్యాండ్ పార్సెల్స్, పెట్టుబడి ప్రతిపాదనలు, శిక్షణ పొందిన మానవ వనరులు, శక్తివంతమైన పాలనా వ్యవస్థతో ఏపీ సిద్ధంగా ఉందని తెలిపారు.

## చోరీకి గురైన ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ




**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం ప్రతినిధి**

సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో,జిల్లా వ్యాప్తంగా చోరీకి గురైన సుమారు 250 సెల్ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. సెల్ ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని ,ఒకవేళ పోతే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించి ఫిర్యాదు చేయాలన్నారు. తద్వారా రికవరీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసిన,చాటింగ్ చేసిన, స్పందించ వద్దన్నారు. రుణాలు ఇస్తామని ఎవరైనా ఫోన్ చేసిన, పెట్టుబడులు పెట్టండి భారీ లాభాలు ఇస్తాం అన్న నమ్మొద్దు అన్నారు.. తాము డిజిటల్ అరెస్టు చేస్తామంటూ పలుసార్లు ఏదో ఒక రూపేనా మోసగాళ్లు మోసం చేస్తారు అన్నారు. ఇటువంటి మోస గాళ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. సుమారు 50 లక్షల రూపాయల విలువైన ఫోన్లను జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు ఎస్పి వకుల్ జిందాల్ అందజేశారు.

## హాస్టల్ విద్యార్థుల అస్వస్థకు కారకులైన వారిని శిక్షించండి



**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం ప్రతినిధి**

సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కనీసం సక్రమ తిండి, సౌకర్యాలు లేకపోవడానికి కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి విడుదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తూర్పు వైసీపీ కన్వీనర్ నూరు ఫాతిమా, తాడికొండ కన్వీనర్ వజ్రబాబుతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనపర్రు హాస్టల్ విద్యార్థులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వాక భ చేశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.అనంతరం మీడియా సమావేశంలో రజిని మాట్లాడారు.పెదనందిపాడు మండలం అనపర్రులో సుమారు 53 మంది విద్యార్థులు, కలుషిత ఆహారం తిని వాంతులు విరోచనాలు తో ప్రాణపాయ పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేరారు అన్నారు. ప్రస్తుతం వాళ్ళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ, ఆందోళనగా ఉందన్నారు. హాస్టల్లో సంక్షేమ సౌకర్యాలు, కనీస సదుపాయాలు,సక్రమ ఆహారం లభించకపోవడం ప్రధానకారణమన్నారు. విద్యార్థినుల అస్వస్థతకు కారకులైన బాధ్యులను, కఠినంగా శిక్షించాలని రజిని డిమాండ్ చేశారు. ఉపేక్షిస్తే ఆందోళన తప్పదని ఆమె హెచ్చరించారు. కూటమి ప్రభుత్వా నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లు సంక్షోభ హాస్టల్ల గా మారాయి అన్నారు.ఇప్పటికైనా మంచి ఆహారం, సౌకర్యాలు కల్పించాలని రజిని డిమాండ్ చేశారు.

## పట్టణపోలీస్ స్టేషన్లో వార్షికతనిఖీనిర్వహించినఇన్చార్జి డిఎస్పీ హనుమంతరావు



**చిలకలూరిపేట అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు సోమవారం నాడు చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్కు చేరుకున్న డిఎస్పీ కి పట్టణ సిఐ పి. రమేష్ , ఎస్సైలు షేక్. రహమతుల్లా, పి. హాజరతయ్య లు ఘన స్వాగతం పలికారు.ఈ తనిఖీలో భాగంగా డిఎస్పీ హనుమంతరావు పోలీస్ స్టేషన్ పరిసరాలను, కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ మరియు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం, డిఎస్పీ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి వారు నిర్వర్తించాల్సిన విధులలో మరింత మెరుగైన పనితీరు కనబరచడానికి అవసరమైన తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాజ,గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### బాధితుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



**మంగళగిరి అక్టోబర్ 13 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం టీడీపీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు.మంగళగిరి మండలం కాజ గ్రామంలో అర్ధల సాంబశివరావు కి రూ 45,000,మాణిక్యాల శ్రీలక్ష్మి కి రూ. 20,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్?కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి,మాణిక్యాల రవి, కుక్కమళ్ళ విక్రమ్ బాబు, అర్ధల గోపి రాజు, చింకా కోటేశ్వరరావు, ఆర్ల పున్నయ్య, పల్లబోతుల శివసాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి అండ్ పి ఎం పి అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేణుగోపాల్



**తెనాలి అక్టోబర్14(లక్ష్యంన్యూస్)**

ఆర్.ఎం.పి అండ్ పిఎంపి రాష్ట్ర అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ నారాయణ వేణుగోపాల్ నియమితులయ్యారు. మంగళవారం తెనాలి పట్టణంలోని కృష్ణ ఇన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో వేణుగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్ధార్థ ప్రధాన కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు జరిగిన అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేణుగోపాల్ ను ఏకగ్రీవంగా తీర్మానించి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనను రాష్ట్ర ప్రతినిధులు తెనాలి డివిజన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్ఎంపీలు ఎం పి ఎం పి లకు ప్రభుత్వ గుర్తింపు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ ప్రధాన కార్యదర్శి పుల్లారావు, కోశాధికారి రంగారావు, కోటేశ్వరరావు, భాస్కరరావు, డివిజన్ పరిధిలోని పలువురు ఆర్ఎంపీలు పీఎంపీలు హాజరయ్యారు. వైఖానస సేవా సంఘం ప్రతినిధులు బ్రాహ్మణ సేవా సమితి, బ్రాహ్మణ పరిషత్తు వేదిక, బ్రాహ్మణ సేవా సమాఖ్య, ఆంధ్ర ప్యారిస్ బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం ప్రతినిధులు అర్చక సమాఖ్య అర్చక సేవా సంఘం తిరుమల శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధ నీ సభ ప్రతినిధులు వేణుగోపాల్ కు అభినందనలు తెలిపారు.

## వలపు వల బ్లాక్మెయిల్ తో కోటి కాజేసిన మోసగాడి అరెస్టు

**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం ప్రతినిది**

బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన చైతన్య కృష్ణ పవన్ అనే యువకుడు బెట్టింగులకు బానిస అయ్యాడు.సుమారు కోటి రూపాయలను బెట్టింగుల్లో నష్టపోయాడు.దాంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలని,దురాశతో సైబర్ క్రైమ్ కు వడిగట్టాడు. మహిళల ఫోటోలను పెట్టి వారి పేరుతో, ఆడ గొంతుతో అనుకరిస్తూ మాట్లాడి అమాయకుల కు ఎరవేసేవాడు.చాటింగ్ తో మోసం చేసేవాడు. వాళ్ళు మహిళలే నని నమ్మిన అమాయకులు చాటింగ్ చేసి లక్షలు పోగొట్టుకున్నారు. ఆ తర్వాత మోసగాడుమరొక గొంతుతో మోసగాడు అమాయకులబ్లాక్ మెయిల్ కు పాల్పడేవాడు. లక్షలు స్వాహ చేసాడు.అలాగే మరికొందరికి ఫోన్ చేసి మీరు ఆర్థిక అవకతవకులకు పాల్పడ్డారని డిజిటల్అరెస్టు చేస్తామని బెదిరించేవాడు. భయపడిన కొందరు అతనికి లక్షల్లో ముట్ట చెప్పేవారు. మరికొందరికి తాను పెట్టుబడి పెడతానని వ్యాపారం చేయమని చెప్పి,వాళ్ళ దగ్గర నుంచి కొంత అడ్వాన్స్ తీసుకొని మోసం చేసేవాడు. గతంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులతో అరెస్టు అనంతరం ఇటీవల గుంటూరులో పట్టాభిపురం పరిధిలో ఇతని భాగవతం ఛేదించామని ఎస్పి గోకుల్ జిందాల్ వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైతన్య కృష్ణ ప్రసాద్ అరెస్టు వివరాలను వెల్లడించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచితులతో చాట్లు చేయొద్దని,వలపు ముసుగులో ఎవరైనా ఆడవాళ్ళ ఫోటోలు పెట్టి చైతన్య కృష్ణ తరహాలో మోసగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వారి చేతిలో మోసపోతే 1930కి



డైల్ చేస్తే,సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మొదలై నిందితుల ఖాతాలను ఫ్రిడ్జ్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం న్యాయస్థానాల ద్వారా బాధితులు తిరిగి తమ డబ్బును పొందవచ్చు అన్నారు. కేసులో ప్రతిభ చూపిన పోలీసు పోలీసు ఉన్నతాధికారులను ఎస్పీ అభినందించారు.

## మల్లెల శివ నాగేశ్వరరావుపై కేసు నమోదు.


### చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు గోరంట్ల పిచ్చయ్య..

**చిలకలూరిపేట అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

భారతీయ జనతా పార్టీచిలకలూరిపేట రూరల్ మండలమాజీ అధ్యక్షుడు గోరంట్ల పిచ్చియ్యపై జిల్లాబిజెపి ఉపాధ్యక్షుడు మల్లెల నాగేశ్వరరావు అనుచరులు దాడి చేశారని ఇచ్చిన ఫిర్యాదు పై చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. అనంతరం గోరంట్ల పిచ్చియ్య మాట్లాడుతూ గత నెల 07 వ తేదీన నేను హైదరాబాదుకు నా స్వంత పని నిమిత్తం వెళ్ళియుండగా, రాత్రి గం. 8-21 ని.ల సమయంలో నాకు మల్లెల శివనాగేశ్వరరావు అను అతను సెల్ నెం. 7386677799 ఫోన్ చేసి, చెప్పుకొనుటకు వీలుకాని అసభ్య పదజాలంతో నన్ను తిట్టుచూ, చంపుతానని బెదిరించినాడు. నేను ఏం చేశానో తెలియజేయవలసినదిగా కోరగా బూతు పదజాలంతో ఇంకా ఎక్కువగా దుర్భాషలాడినాడు. నీవు చిలకలూరిపేటకు రా నీ అంతు చూస్తానని బెదిరించగా, నేను హైదరాబాదు నుండి బయలుదేరి మా ఊరు అయిన కోమటినేనివారిపాలెం చేరినాను. గతనెల 8వ తేదీన యధావిధిగా నేను రాత్రిపూట నిద్రించి ఉదయాన్నే లేచి చూడగా, నా ఇంటి ఆవరణలో ఉన్న నా ఆటో నెం. AP07 TA 3451 అద్దాలను పగులగొట్టి, బ్యాటరీని దొంగిలించుకొని పోయి నా ఆటోను పూర్తిగా ధ్వంసం చేసినారు. మరలా నా ఇంటి ఆవరణలో ఉన్న 6వ నెల గర్భమును కలిగియున్న గోమాతకు ఏదో పదార్థం తినిపించి, దాని త్రాడును కూడా వదిలివేసి



వెళ్ళినారు. ఆ పదార్థం తినడం వల్ల గోవు కూడా చాలా ఇబ్బందిని ఎదుర్కొన్నది. ఈ విషయాన్ని నీళ్ళ ప్లాంటు దగ్గరకు వచ్చినవారు, మా గోవును పూజించే వారు చెప్పగా నేను గమనించినాను.ఈ విధంగా మా ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యం చేసి వెళ్ళిన వారు నన్ను ఫోన్ నందు దూషించిన మల్లెల నాగేశ్వరరావు అతని అనుచరులే అయి వుంటారని నాకు అనుమానంగాఉండి ముందురోజు నాకు ఫోన్ చేసి నన్ను చంపుతానని, నా అంతు చూస్తానని ఫోన్ నందు బెదిరించి, ఈ విధంగా అకృత్యానికి పాల్పడిన సదరు మల్లెల శివ నాగేశ్వరరావు మరియు అతని అనుచరులపై చట్టపరమైన తగు చర్యలు గైకొని నాకు ప్రాణ రక్షణ కల్పించలని పల్నాడు జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేయగా ఆయన పరిశీలించి కేసు నమోదు చేయాలని


FIRST INFORMATION REPORT
(Under Section 173 BNSS)
A.P.P.M. Orders 470,500

1. District : Palnadu P.S : Chilakaluripet Rural Year : 2025 FIR No. 99/2025 Date : 09/10/2025
2. Acts & Section(s) : 351(2) BNS
3. a) Occurrence of Offence : Day : Sunday Date & Time From : 07/09/2025 20:20 Time Period : 1
Date & Time To : 08/09/2025 23:30 Prior To :
b) Information Received at P.S. : Date & Time : 09/10/2025 11:00
c) General Diary Reference: Entry No : 1 Date & Time : 09/10/2025 11:00
4. Type of Information : Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S. : 9 Km West Beat No. :
b) Address Place : at Komatinenivaripalem Village Area/Mandal : Chilakaluripet Mandal Street/Village : Komatinenivaripalem Village
City/District : Palnadu State : Andhra Pradesh PIN :
c) In case , outside the limit of this Police Station, then Name of P.S. : District :
6. Complainant / Informant :
a) Name : Gorantla Pitchaiah
b) Father's / Husband's Name : Sivaiah
c) Date/Year of Birth : Age : 40
d) Nationality : Indian e) Caste : Yadava/Golla
f) Passport No : Date of issue : Place of issue :
g) Occupation : Mobile No : 9912160678
h) Address House No : Area/Mandal : Chilakaluripet Mandal Street/Village : Komatinenivaripalem Village
City/District : Palnadu State : Andhra Pradesh PIN :
7. Details of known/suspected/unknown accused with full particulars :
Serial No : 1
a) Name : Mallela Siva Nageswararao
b) Father's /Husband's Name : c) Occupation :
d) Caste : e) Gender : Male f) Age : 0 Nationality : Indian
g) Address House No : Street/Village : Area/Mandal :
City/District : State : PIN : 0
h) Phone(Off) : 0 Phone(Resi) : 0 Cell No : 0
i) Email :
Physical features, deformities and other details of the Suspect :

| S. No | Sex | Date/Year of Birth | Build | Height (cms) | Complexion | Identification Marks(s) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Male | | | 0cm | | |

| Deformalities/ Peculiarities | Teeth | Hair | Eyes | Habbit(s) | Dress Habit(s) | Languages/ Dialect |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |

చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ కు ఆదేశాలు జారీ చేశారని, ఆయన ఆదేశానుసారం చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి అనిల్ కుమార్ కేసు నమోదు చేశారని అన్నారు.మున్సిపల్ సర్వేర్ గా (లైసెన్స్ రద్దు).బోగస్ మీడియాను అడ్డం పెట్టుకొని అసాంఘిక కార్యక్రమాలు, వసూళ్ల దందా, డబల్ రిజిస్ట్రేషన్, బెదిరింపులు, దీనికి కొంతమంది సపోర్టు చేస్తున్నారని, ఇంకా కొన్ని ఆడియోలు ఉన్నాయని, ఇలాంటివారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జిల్లా అధ్యక్షుడికి, రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ప్రారంభించిన హెూం మంత్రి అనిత

- క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది
- పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే పోటీలు
- పవర్ లిఫ్టింగ్తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉంది..హెూం మంత్రి అనిత

**మంగళగిరి అక్టోబర్ 14 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ..ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని



చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్




బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.

## దివ్యాంగులకు వరం రోటరీ మంగళకరము...

**మంగళగిరి అక్టోబర్ 14 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలోని మురుగుడు హనుమంతరావు కళా ప్రాంగణంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరము అనే పేరుతో ఈనెల 14 నుండి 17 వరకు జరిగే నాలుగో విడత దివ్యాంగులకు కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్ వీ రాంప్రసాద్ హాజరై కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడారు. మంగళగిరి రోటరీ మంగళకరము అనే నినాదంతో నాలుగు విడతలుగా సుమారు 900 మంది చేతులు లేని దివ్యాంగులకు కృత్రిమ చేతులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగులకు ఒక స్వర్గధామం అంటే రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అని వినిపిస్తుందని నమ్ముతున్నానన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు ఒక సెంటర్ ఏర్పాటు చేసే విధంగా రోటరీ కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని రోటరీలు మంగళగిరి రోటరీని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలలో ముందుకు వెళ్లాలన్నారు. మరో విశిష్ట అతిథి రోటరీ డీజీఈ ఉదయ్ సుదీర్ ఫిలాని మాట్లాడుతూ రోటరీ చేపట్టే ప్రాజెక్టులు సమాజానికి, ఆయా ప్రాంతాల



ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. మంగళగిరి రోటరీ దివ్యాంగులకు సేవ చేసే అద్భుతమైన మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. రాబోయే సంవత్సరాలలో కూడా రోటరీ మెగా ప్రాజెక్టులు చేపడుతుందని ఆశిస్తున్నామన్నారు. రోటరీ చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా చేతులు లేని దివ్యాంగులకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి జర్మనీ నుండి దిగుమతి చేసుకున్న అత్యాధునికమైన కృత్రిమ చేతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 14 నుండి 17 వరకు 160 మంది దివ్యాంగులకు కృత్రిమ చేతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఒక్కో వ్యక్తి కి పంపిణీ చేసే కృత్రిమ చెయ్యి విలువ 60 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. దివ్యాంగుల కోసం చేస్తున్న



కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ పీడీజీ అన్నే రత్న ప్రభాకర్, రోటరీ క్లబ్ ఆఫ్ అమరావతి అధ్యక్షులు డీవీ నరసింహం, ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈ పూర్ణచంద్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ట్రెజరర్ కేవీఎస్ ప్రకాశరావు, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు రేవంత్ కుమార్, అందే మురళీ మోహనరావు, వడ్లమూడి శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటేశ్వరరావు, చనుమోలు గోపాల్, వుడతా శ్రీనివాసరావు, దోగిపర్తి శ్రీనివాసరావు, కాపరౌతు సుందరయ్య, అవ్వారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రారంభం

### మాచర్ల నియోజకవర్గంలో యువత, మహిళల గళం

**మాచర్ల/ విజయపురి సౌత్ : అక్టోబర్ 14: లక్ష్యం న్యూస్**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిరసిస్తూ విజయపురి సౌత్ లో 'రచ్చబండ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమానికి వైసిపి నాయకులు శ్రీకారం చుట్టారు.మాచర్ల మండలం, విజయపురి సౌత్ గ్రామంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, "వైద్య విద్యను కేవలం ధనవంతులకే పరిమితం చేసే కుట్రను సాగనివ్వబోం. పేద విద్యార్థులకు అన్యాయం చేసే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి," అని డిమాండ్



చేశారు.జిల్లా మహిళా విభాగం సభ్యులు లాకా వెంకటరమణ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలు సామాన్యులకు భరోసా అని, వాటి ప్రైవేటీకరణ సమాజానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ గ్రామ అనుబంధ విభాగాల అధ్యక్షులు బీర్నేడి రమేష్, సంతవరపు లక్ష్మీనారాయణ, ఏరువ రామకృష్ణారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంతకాల సేకరణను ప్రారంభించారు. వైద్య కళాశాలల పరిరక్షణ కోసం లక్ష్యాన్ని చేరుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

**మాచర్ల : అక్టోబర్ 14 మంగళవారం ( లక్ష్యం న్యూస్)**

గూగుల్ రాకతో రాష్ట్రం సర్వముఖాభివృద్ధి దిశగా పయనిస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఏడాది పాటు శ్రమించి, నేషనల్ పాలసీలో మార్పులు చేసి మరి 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే గూగుల్ క్లౌడ్ ను సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం ఆషామాషి విషయం కాదన్నారు. హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ రావడంతో అక్కడ సాంకేతిక అభివృద్ధి ఏ



స్థాయిలో జరిగిందో, అలానే గూగుల్ క్లౌడ్ ఏపీకి రావడం భవిష్యత్తులో అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనున్నదని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్ద ఏఐ సంస్థను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని ఆయన వివరించారు. విశాఖ వేదికగా వివిధ దేశాలకు కంప్యూటర్ డేటా పంపేందుకు బ్రాడ్ బ్రాండ్ వేగాన్ని పెంచేందుకు గూగుల్ సంస్థ సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి రావడంపై అందరూ ప్రశంసిస్తుంటే.., స్వాగతించాల్సిందిపోయి, గూగుల్ క్లౌడ్ సంస్థపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పట్టపగలు నడిరోడ్డుపై దారుణ హత్య

**తెనాలి అక్టోబర్14(లక్ష్యంన్యూస్)**

చెంచుపేటలో దారుణ హత్య జరిగింది. మాజీ ఎమ్మెల్యే రావి రవీంద్రనాథ్ బజారు కైలాష్ భవన్ రోడ్డులో మంగళవారం టిఫిన్ కోసం వచ్చిన జూపూడి తిరుపతి రావు అలియాస్ బుజ్జిని స్కూటీపై గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కొబ్బరికాయల కత్తితో పట్టపగలే నడిరోడ్డుపై అతి దారుణంగా హత్య చేశారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అమృతలూరు మండలం కోడితాడిపర్రు గ్రామానికి చెందిన తిరుపతిరావు గ్రామంలో వ్యవసాయం చేస్తుంటాడు. ప్రస్తుతం పెదపూడి సొసైటీ మెంబర్గా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నాడు. తిరుపతిరావుకు అయిదుగురు కుమార్తెలు ఉన్నారు. కాగా తెనాలి చెంచుపేటలో నివాసం ఉంటున్న కుమార్తె గండికోట దుర్గ ఇంట్లో కొంతకాలంగా ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో టిఫిన్ తీసుకోవటానికి బయటికి వచ్చిన తిరుపతిరావు స్థానికంగా టిఫిన్ సెంటర్ వద్ద నిలబడి ఉండగా స్కూటీపై మాస్క్ పెట్టుకుని వచ్చిన ఓ గుర్తు తెలియని వ్యక్తి కొబ్బరికాయల కత్తితో దాడిచేసి హత్య చేసి



పారిపోయినట్టు స్థానికులు చెబుతున్నారు. డీఎస్పీ జనార్ధనరావు, త్రీ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ నిందితుడిని పసిగట్టే చర్యలు తీసుకున్నారు. పట్టపగలే నడిరోడ్డుపై జరిగిన హత్య స్థానికంగా కలకలం రేకెత్తించింది. త్రీటౌన్ సీఐ. ఎస్.సాంబశివరావు మాట్లాడుతూ చెంచుపేట లోని మాజీ



ఫైల్ ఫోటో జూపూడి తిరుపతిరావు

ఎమ్మెల్యే డాక్టర్ రావి రవీంద్రనాథ్ బజార్ లో జరిగిన హత్య ఉదంతంపై గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. హత్యకు గురైన తిరుపతిరావు భార్య ఇందిర ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని పట్టుకునేందుకు పోలీసు బృందాలను పంపించడం జరిగిందని చెప్పారు. సీసీ ఫుటేజస్ సేకరించి నిందితుల్ని గుర్తించి పట్టుకుంటామని సిఐ సాంబశివరావు చెప్పారు.

# కొండవాలు ప్రాంతాల్లో తక్షణమే రక్షణ గోడలు నిర్మాణం చేపట్టాలి

## ఐదవ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

**మధురవాడ లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 14**

కురుస్తున్న వర్షాలు కారణంగా ఐదో వార్డ్ కొండవాలు ప్రాంతాలలో కొండ చర్యలు విరిగిపడి నివాస గృహాలపై పడుతుండడం జరుగుతుందనీ. ఈ విషయమై నిన్న శారద నగర్,అయ్యప్ప నగర్ కాలనీల పరిధిలో కొండ చర్యలు విరిగి పడడంతో అక్కడ ప్రజలు భయం గుప్పెట నివసిస్తున్నామని వెంటనే మా సమస్య పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలత దృష్టికి తీసుకురాగ ఈరోజు జూన్ 2 జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి డిఈ మణికుమార్ ను మరియు సంభందిత అధికారులను ఘటన స్థలములకు తీసుకొని వెళ్లి అక్కడ సమస్యను కార్పొరేటర్ హేమలత అధికారులకు వివరించడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన జంగల్ కమిషనర్ కనకమహాలక్ష్మి




ఇంజనీరింగ్ డిఈ మణికుమార్ ను వెంటనే అంచనాలను రూపొందించి నివేదిక తయారు చేసి వెంటనే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో కాలనీ పెద్దలు నల్లాన ఆనందరావు, దేవర శివ , రమణమ్మ స్థానికలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలి

- డ్రెయిన్ల ద్వారా మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి
- ఎయిర్‌పోర్టు పర్యావరణ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 14:**

మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎయిర్పోర్ట్ పర్యావరణ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అపరిశుభ్రత చోటుచేసుకోకుండా పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డ్రెయిన్ల ద్వారా మురుగు, వర్షపు నీరు సాఫీగా పోయేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోర్టు ట్రక్ పార్కింగ్ ప్రాంతంలో లారీ డ్రైవర్లు ఆహార పదార్థాలను ఎయిర్‌పోర్టు గోడ సమీపంలో పారేయకుండా చర్యలు తీసుకోవాలని, దాంతో పక్షులు చేరి విమాన రాకపోకలకు ప్రమాదం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మేఘాద్రిగెడ్డ, ఇతర గెడ్డ ప్రాంతాల్లో పూడికపోయిన చెత్తను క్రమం తప్పకుండా తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో నిర్మాణ సామగ్రి, చెత్తా చెదారం డంపింగ్ చేయకుండా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్టు అథారిటీ, విశాఖపట్నం పోర్టు, ఐఎన్ఎస్ డేగా, జీవీఎంసీ, ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖ రూపురేఖలు మారిపోతాయ్..

- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెద్దయెత్తున మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నాం
- విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 14**

మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో... అదేమాదిరిగా గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖపట్టణంలో కూడా పెనుమార్పులు చోటు చేసుకుంటాయని, నగరం రూపురేఖలు మారిపోతాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో గూగుల్ సంస్థతో జరిగిన ఒప్పందం, ఇతర కంపెనీల రాక, విశాఖపట్టణం ఎకనామిక్ రీజియన్, నీటి నిల్వల సామర్థ్యం పెంపు తదితర అంశాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు. గూగుల్ డేటా సెంటర్ ఆసియాలోనే అతి పెద్దదని, సుమారు 85 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుందని, దీని రాకతో మన యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయని పేర్కొన్నారు.

**50 నిమిషాల్లో భోగాపురం ఎయిర్ పోర్టుకు...**

విశాఖపట్టణం వేదికగా భవిష్యత్తులో జరగనున్న మార్పులను, అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతులను భారీ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, దానిలో భాగంగా 15 మాస్టర్ ప్లాన్ రోడ్లను వేస్తున్నామని చెప్పారు. వాటిలో ఏడింటికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యిందని మూడు నాలుగు రోజుల్లో పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు. 2026 ఏప్రిల్, మే నాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 50 నిమిషాల్లో నగరం నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గూగుల్ తో పాటు వివిధ కంపెనీలు విశాఖకు వస్తున్నాయని, రెండు రోజుల క్రితం సిఫీ సంస్థ భూమి పూజ కూడా చేసుకుందని గుర్తు చేశారు. ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి జిల్లాకు వచ్చిన సందర్భంలో విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి, ఐటీ పార్కుల ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంకు గుర్తింపు తదితర అంశాల గురించి మాట్లాడారని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. తాగునీటి, ఇతర అవసరాలకు తగిన విధంగా జలవనరులను తీసుకొచ్చేందుకు చర్యలు



తీసుకుంటున్నామని, ఇప్పటికే పోలవరం ఎడుమ ప్రధాన కాలువ నుంచి 23 టీఎంసీల నీటిని తెచ్చేందుకు ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 526 చెరువులు, నీటి కుంటలు ఉండగా.. వాటిలో 24 చెరువులను ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు, సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించేందుకు ప్రణాళిక రూపొందించామని వివరించారు.

# మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టిడ్కో గృహాసముదాయం వద్ద రెండవ వాటర్ ప్లాంట్లు ప్రారంభం

**మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన స్థానిక నాయకులు**
**దివీస్ లేబరేటరీస్ సంస్థ సహకారంతో టిడ్కో గృహాసముదాయం వద్ద వాటర్ ప్లాంట్ ఏర్పాటు**
**దివీస్ లాబొరేటరీస్ సంస్థకు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన టిడ్కో నివాసితులు**




**మంగళగిరి అక్టోబర్ 14 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో దివీస్ లాబొరేటరీస్ సహకారంతో మంగళగిరి పట్టణం టిడ్కో గృహాసముదాయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెండవ రక్షిత మంచినీటి ప్లాంట్లను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు మంగళవారం ప్రారంభించారు. రక్షిత మంచినీటి ప్లాంట్?లను ఏర్పాటు చేసిన దివీస్ లాబొరేటరీస్ వారిని, అందుకు కృషి చేసిన మంత్రి లోకేష్‌కు టిడ్కో నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 30కి పైగా మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క ప్లాంట్ రూ 16 లక్షల రూపాయల వ్యయంతో అత్యధునాతన మంచినీటి ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజుకు 20 గంటల పాటు ప్లాంట్ పనిచేస్తుందని, గంటకు వేయి లీటర్ల నీటిని ప్యూర్‌పై చేస్తుందన్నారు. ఈ సందర్భంగా దివీస్ లాబొరేటరీస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జలధార పేరుతో నియోజకవర్గంలో పలు చోట్ల రక్షిత మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న మంత్రి నారా లోకేష్ తక్షణమే పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పందేటి తిరుపతయ్య, ఆకురాతి నాగేంద్రం, బూదాటి శ్రీనివాసరావు, ఇండ్ల రజిని, షేక్ సుభాని (గల్ఫ్), షేక్ అన్వర్, వంగర సదాశివరావు, పఠాన్ రియాజ్ ఖాన్, చింతక్రింది వెంకటేశ్వరరావు, కటకం కల్యాణ చక్రవర్తి, పొదిలి హరిబాబు, ఉప్పు మహేష్, అవ్వారు సుబ్బారావు, గంజి పూర్ణ, కేసనం సాయి భావన, గంజి శివసుధ, చెన్నపట్నం సత్యా సింగ్, సలా లీలావతి, దండే శ్రీ లక్ష్మి, షేక్ నీలోఫర్, దివి జయశ్రీ, గంగాధర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార అన్నపూర్ణ కూరగాయల కాంప్లెక్స్ సీజ్ తప్పదు



**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం ప్రతినిధి**

కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ విషయంలో హైకోర్టు స్పష్టత ఇచ్చిందని కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు అన్నపూర్ణ కాంప్లెక్స్ లో అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిని బుధవారం ఖాళీ చేయించడం జరుగుతుందని ప్రకటించారు. ఈమేరకు కమీషనర్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. 83 లక్షలు ఆదాయం ఉన్న మార్కెట్ ను 6 కోట్ల రూపాయలకు పెంచడం జరిగిందని చెప్పారు. 81 షాపులకు పారదర్శకంగా వేలం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అయితే అన్నపూర్ణా కాంప్లెక్స్, సర్వీస్ రోడ్లలో అక్రమంగా వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. 3 కోట్ల రూపాయల బకాయి వుండి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేదు కనుక డిఫాల్టర్ గా ప్రకటించామని అన్నారు. ఈ వివరాలను హైకోర్టుకు విన్నవించడంతో తక్షణమే ఖాళీ చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని కమీషనర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో కూరగాయల విక్రయాలు చేసే వ్యాపారులు కొల్లి శారద హెూల్ సేల్ మార్కెట్ ద్వారానే వ్యాపారం చేసుకోవాలని సూచించారు.

# మహిళ సాధికారతకు ముందడుగు

**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం ప్రతినిధి**




గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా "మహిళా గ్రీవెన్స్ డే" ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రకటించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మహిళల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా లి"మహిళా గ్రీవెన్స్ డే" నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రజల కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తుండగా, నేను నా నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని ప్రారంభించాను. చాలా మంది మహిళలు తమ సమస్యలను అధికారుల ముందు చెప్పలేకపోతున్నారు. ఈ వేదిక ద్వారా వారు స్వేచ్ఛగా మాట్లాడి, వెంటనే పరిష్కారం పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రతి వారం సంబంధిత శాఖాధికారులను ఆహ్వానించి, ఫాస్ట్ ట్రాక్ పరిష్కార విధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. "ఇది కేవలం వినే కార్యక్రమం కాదు %-% సమస్య పరిష్కారం జరిగే వరకు మహిళలతో పాటు నిలిచే వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొని వచ్చి, ఇంటి నుండే ప్రజా సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం, ఒక మహిళా ఎమ్మెల్యేగా నా నియోజకవర్గంలోని ప్రతి మహిళా సమస్యకు అండగా ఉంటాను" అని గళ్ళా మాధవి చెప్పారు.

# క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన వరుణ్ సాత్విక్, రాజేష్‌లను

## అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 14**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-23 కల్నల్ సికె నాయుడు మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన టి. వరుణ్ సాత్విక్, అలాగే అండర్-19 విను మన్కడ్ వన్డే టోర్నమెంట్‌కు ఎంపికైన యన్. రాజేష్లను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్రరావు అభినందించారు. వరుణ్ సాత్విక్ పాల్గొనే ఆల్ ఇండియా టోర్నమెంట్ ఈ నెల 16వ తేదీ నుండి అనంతపురంలో ప్రారంభం కానుంది. అలాగే రాజేష్ ప్రస్తుతం హర్యానాలో జరుగుతున్న ఆల్ ఇండియా వన్డే టోర్నమెంట్లో పాల్గొంటున్నారు. ఇద్దరూ జడ్పీ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద గల ఏసీఏ, కేడీసీఏ, బి.వి.సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెక్స్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

బుధవారం 15-10-2025

## ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు క్షమాపణ చెప్పాలి

## డిమాండ్ చేసిన మాలసంఘాలు



**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం ప్రతినిధి**

దళిత నాయకులు దళారులు అంటూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేసిన వ్యాఖ్యలు అత్యంత గర్హనీయం అని మాలమహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు ధ్వజమెత్తారు. కామన్ సెన్స్ లేకుండా ఎమ్మెల్యే మాట్లాడారని మండిపడ్డారు. బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం మాలమహానాడు నాయకులు, తురకపాలెం బాధిత కుటుంబాలతో కలిసి మీడియాతో మాట్లాడారు. తురకపాలెం బాధితులకు పరిహారం అందడంలో రామాంజనేయులు పాత్ర ఏమాత్రం లేదన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకి దమ్ముంటే అక్రమ మైనింగ్ ఆపాలని సవాల్ చేశారు. తురకపాలెం దళితులను అవమానించే విధంగా ఆయన మాట్లాడారని అన్నారు. తక్షణమే వారి కాళ్ళు కడిగి క్షమాపణ చెప్పాలని అన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. అదేవిధంగా దళితుల సంక్షేమానికి రామాంజనేయులు ఎప్పుడూ కృషి చేయలేదని విద్యాసాగర్, స్టాలిన్ తదితర నాయకులు విమర్శించారు. దళిత వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.

## అక్కయ్యపాలెం 44వార్డు హైవే పక్కన గ్రీన్ బెల్ట్ పార్కు వద్ద మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ





**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 14**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,రాష్ట్ర,పార్లమెంట్,పార్టీ మండల అధ్యక్షులు,సిటీ నాయకులు,సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు,మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు , సభ్యులు,కార్యకర్తలు లిఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి కార్యక్రమంలో పాల్గొన్నారు

## మండాది లో 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్ ప్రారంభం





**వెల్దుర్తి : అక్టోబర్ 14 మంగళవారం ( లక్ష్యం న్యూస్ )**

మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులలో మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని మండాది గ్రామంలో 30 లక్షల తో సిసి రోడ్లు నిర్మాణం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి ఆదేశాల మేరకు మంగళవారం పనులు ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపిడిఓ ప్రసాద్ రావు. ఏఈ శ్రీనివాస్ రెడ్డి. కుర్రి శివారెడ్డి. గ్రామ టిడిపి నాయకులు గుజ్జుల పాపిరెడ్డి. అంకిరెడ్డి. తదితర మండల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుసోదరులుఈ కేవైసీ చేయించుకోవాలి..

## గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క పోతురాజు



**యడ్లపాడు అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని మైదువోలు గ్రామంలో ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకు మీరు వేసిన పంట నమోదు చేయడానికి, ఈకేవైసీ చేయటానికి మన గ్రామ పంచాయతీ ఆఫీస్ కుసచివాలయ,అగ్రికల్చర్ సిబ్బందివస్తున్నారు కావున గ్రామంలోని రైతు సోదరులు మీరు వేసిన పంటను నమోదు చేసుకోవాలని అలా చేయని యెడల వర్షాలు వలన నష్టం జరిగిందో ప్రభుత్వం నుండి మీకు నష్ట పరిహారం ఇవ్వడం జరగదు కాబట్టి కావున ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవలని గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క పోతురాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో రజత పథకం సాధించిన బి. ధనూజ



**చిలకలూరిపేట అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని ఎస్ కే వి టి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 70 - 75 కేజీల విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో రజిత పథకం సాధించిన విద్యార్థిని బి ధనుజా ను ఏ.ఎం. జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ కుమార్ ఏం జి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం, ఏం జి హై స్కూల్ పిఈటిలు రాజు, రాజేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ భేటీ

## పోలంపల్లి ప్రాజెక్ట్ , కంచెల ఎత్తిపోతల పథకం నిధుల మంజూరు అంశంపై చర్చ

**అమరావతి అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని పోలంపల్లి ప్రాజెక్ట్ రిపేర్లు, కంచెల ఎత్తిపోతల పథకం పనుల నిధులు మంజూరు అంశంపై ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తో భేటీ అయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం సెక్రటేరియట్ లో జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ను ఆయన ఛాంబర్ లో కలిశారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ కూడా వున్నారు. ఈ సందర్భంగా జి.సాయి ప్రసాద్ కి సాగునీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ వివరించారు. నిధులు మంజూరు చేస్తే



త్వరితగతిన పనులు పూర్తి చేసి సాగునీరు రైతులకు అందుబాటులోకి తీసుకురావటం జరుగుతుందన్నారు. ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్,ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వారితో మాట్లాడుతూ సంబంధిత ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి నిధుల విడుదల కోసం తగిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

## నరసరావుపేటలో మెప్మా ఆధ్వర్యంలో

# తాత్కాలిక షాపుల నిర్మాణానికి స్థలాల పరిశీలన

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట అక్టోబర్ 14 (లక్ష్యం న్యూస్)::**

ఏపీ లో పట్టణ పేదల పేదరిక నిర్మూలనకు కీలక పాత్ర పోషిస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పవర్టీ ఇన్ మ్యూనిసిపల్ ఏరియాస్ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (గ్రూపులు) ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తాత్కాలిక షాపుల నిర్మాణానికి మంగళవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని ప్లాట్‌ఫారమ్‌లకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2007లో స్థాపించబడిన ఈ సంస్థ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో (అల్బీలు) స్వయం స్థిరమైన సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం మరియు సంరక్షించడం ద్వారా పట్టణ పేదల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహిస్తోంది.పట్టణంలోని ఆరు ముఖ్య ప్రాంతాలను - ముఖ్యంగా రహదారి రోడ్ మార్జిన్‌లు, వాణిజ్య కేంద్రాల సమీపంలో ఉన్న ప్రదేశాలు - పరిశీలించిన ఈ బృందం, వ్యాపారానికి అనువున్న ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణానికి అనుకూలతను అంచనా వేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణం, మెప్మా సభ్యులకు అప్పందుకోవడం నరసరావుపేట మున్సిపాలిటీ బాధ్యతగా ఉందని, ఇక్కడ మెప్మా ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ వెండింగ్ యూనిట్ల వంటి తాత్కాలిక షాపులను ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇలాంటి మోడ్యులర్ వెండింగ్ మార్కెట్లకు రూ. 26.10 కోట్లు కేటాయించబడినట్టు తెలిపారు. 580 షాపులకు సంబంధించిన ప్రాజెక్టులు గ్రూపుల బ్యాంకు





రుణాలు, మెప్మా మద్దతు మరియు మున్సిపల్ నిధుల ద్వారా అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ తాత్కాలిక షాపుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 2.74 లక్షల గ్రూపులకు చెందిన 22.62 లక్ష మంది మహిళలు తమ ఉత్పత్తులను - హస్తకళలు, ఆహార పదార్థాలు, వ్యవసాయ ఉత్పత్తులు వంటివి - మార్కెటింగ్ చేసుకోవచ్చని అన్నారు., ఇది మెప్మా కార్యక్రమాల్లో భాగంగా 123 అల్బీల్లో అమలవుతోందని తెలిపారు. “మెప్మా ద్వారా ఏర్పాటు చేసే ఈ తాత్కాలిక షాపులు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తాయని అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఆరు ప్రాంతాల్లో ఈ స్థలాలు ఎంపిక చేసిన తర్వాత, రోడ్ మార్జిన్‌లలో ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించి, మెప్మా సభ్యులకు అప్పందుకుంటామన్నారు. ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ యూనిట్లతో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసి, గ్రూపులు తమ ప్రొడక్టులను విక్రయించుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఇది మా నియోజకవర్గంలోని గ్రూపుల మహిళల ఆర్థిక ఎదుగుదలకు కీలకమైనదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22.62 లక్ష మంది మహిళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా సగటున రూ. 5,000 నుంచి రూ. 15,000 వరకు అదనపు ఆదాయం సంపాదిస్తున్నారు” అని ఎమ్మెల్యే అన్నారు. మెప్మా కార్యక్రమాలు డెయ్-నల్మ్ (డెవలప్మెంట్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్రన్ ఇన్ అర్బన్ ఏరియాస్) కింద రాష్ట్రంలో పట్టణ మహిళల సాధికారతకు ముఖ్యమైనవి. ఇటీవల మెప్మా, ఓఎన్‌డీసీ, మైస్టోర్, హెూమ్‌ట్రయాంగిల్ వంటి ఈ-కామర్స్ భాగస్వాములతో ఎమ్‌ఓయూలు కుదుర్చుకుని గ్రూపుల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తోంది. అలాగే, రాపిడో వంటి ఆప్‌లతో భాగస్వామ్యం ద్వారా 1,000 మంది మహిళలకు డ్రైవర్ ఉద్యోగాలు కల్పించారు. ఈ వంటి మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్‌లు గ్రూపుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతున్నాయని, పట్టణాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు త్వరలోనే ఏడు నగరాల్లో ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా నరసరావుపేట పట్టణంలోని గ్రూపులు తమ ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతో ఆర్థికంగా బలపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది, స్థానిక గ్రూపు ప్రతినిధులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వెలుగుచూసిన కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్ : ప్రత్తిపాటి

- కూటమి ప్రభుతత్వం ఆ పిచ్చి వృక్షాన్ని కూకటివేళ్ల తో సహా పెకలిస్తుంది.
- ఏపీలో మొదలైన కల్తీమద్యం మూలాలు ఆఫ్రికా ఖండానికి చేర్చింది జగన్ క్రిమినల్ బ్రెయినే.
- నలుగురు ఐపీఎస్ లతో సిట్ ఏర్పాటుచేసి, నకిలీ మద్యం పాత్రధారులు... సూత్రధారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

కల్తీ, విషపూరిత మద్యంతో పేదల ప్రాణాలు తీసి, ఖజానా నింపుకున్న నీతిమాలిన చరిత్ర జగన్ ది పాపాలు, నేరాలు చేయడం పక్కవారిపై నిందలేయడం జగన్ కు జన్మతహా వచ్చిన నైపుణ్యం. అధికారంలో ఉన్నంతకాలం విషపూరిత మద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మించిన జగన్.. డబ్బు పిచ్చితో చివరకు పేదల ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడలేదు. హానికారక మద్యంతో 30వేల మందిని బలితీసుకున్న కసాయి జగన్. కల్తీమద్యం.. నాటుసారా అమ్మి అమయాకుల్ని చంపేసినవారిని తనపార్టీలో కొనసాగించడమేగాక, వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించిన నీతిమాలిన చరిత్ర జగన్ దే. వైసీపీ హయాంలో మల్లాది విష్ణు బార్ లో కల్తీమద్యానికి 6 గురు చనిపోయారు. సదరు నాయకుడిని జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు కల్తీమద్యంతో కావలిలో 5 గురిని బలితీసుకున్నా వందలమందిని అనారోగ్యానికి గురిచేసినా జగన్ వారిని పల్లెత్తు మాట అనలేదు. తన పాలనలోనే జంగారెడ్డిగూడెంలో కల్తీసారాకు 27 మంది బలైతే, అవన్నీ సహజమరణాలని అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన కల్తీమనిషి జగన్. అక్రమార్జనే ధ్యేయంగా జగన్ మద్యం ధరలు



పెంచడంతో అలవాటు మానలేక శానిటైజర్ తాగి 47 మంది పేదలు చనిపోతే, జగన్ కరెన్సీ మత్తులో కిమ్మనలేదు. అలాంటి వ్యక్తి నేడు కూటమిప్రభుత్వం కల్తీ మద్యం అమ్ముతోందని నిందలేయడం తన కుట్ర రాజకీయాల్లోభాగమే. ఈ వ్యవహారంలో ఏ1 గా ఉన్న జనార్దనరావు విచారణలో వెల్లడించిన వివరాలే అందుకు నిదర్శనం. దొంగ ప్రమాణాలు.. బెదిరింపులతో చేసిన తప్పులు ఒప్పుకావనే నిజాన్ని వైసీపీనేత జోగి రమేశ్ గ్రహించాలి. కల్తీమద్యం కేసు ఏళ్లతరబడి విచారణ జరిగి.. అసలు వాస్తవాలు ప్రజలకు తెలియకూడదన్న దురుద్దేశంతోనే జోగి సీబీఐ విచారణ కోరుతున్నాడు.

### కల్తీమద్యం వెలుగుచూసిన వెంటనే చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారు.

ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం ఘటన వెలుగుచూసిన వెంటనే కూటమిప్రభుత్వం శరవేగంగా స్పందించింది. వెంటనే విచారణకు ఆదేశించింది. టీడీపీ నాయకులు (గతంలో వైసీపీ వారే) ప్రమేయముందని తెలిసిన వెంటనే వారిపై పార్టీ నాయకత్వం సస్పెండ్ వేటు వేసింది. ఎక్సైజ్ సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు కల్తీమద్యం తయారీ కేంద్రాలపై దాడులు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి కల్తీమద్యం ఘటనను సీరియస్ గా తీసుకుని సమగ్ర విచారణ నిమిత్తం నలుగురు ఐపీఎస్ లతో సిట్ ఏర్పాటు చేశారు. కల్తీమద్యమనే మాట వినపడ్డా ఉపేక్షించనని, చర్యలు కఠినంగా ఉంటాయని తేల్చిచెప్పారు. ఈ విధంగా జగన్ తనహయాంలో నామమాత్రంగా కూడా ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు.

### కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్.. పిల్లవేర్లు, ప్రధాన కొమ్మలు వైసీపీనేతలు.

రాష్ట్రంలో కల్తీ మద్యమనే మహావృక్షానికి తల్లి వేరు జగన్ అయితే.. ఆయనకు సహకరించిన పలువురు వైసీపీనేతలు, అధికారులు పిల్లవేర్లు.. ప్రధాన కొమ్మలు. ఏపీలో మొదలైన కల్తీమద్యం మూలాలు ఖండాలు దాటి ఆఫ్రికా వరకు చేర్చడంలో జగన్ క్రిమినల్ బ్రెయిన్ దే కీలక పాత్ర. ప్రజలు.. రాష్ట్రం.. దేశం గురించి జగన్ ఆలోచించడు. ఆయన ధ్యాసంతా అవినీతి, అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదించడంపైనే ఉంటుంది. ఆ ఆలోచనలకు తోడు విపరీతమైన నేరప్రవృత్తి స్వభావంతో చట్టాలు, న్యాయస్థానాలంటే లెక్కలేనితనం. మితిమీరిన అహంకారం. ఇన్ని అవలక్షణాలున్న వాడిని నమ్మి ముఖ్యమంత్రిని చేసినందుకు ప్రజలు ఐదేళ్లపాటు నరకం అనుభవించారు. అమరావతి, పోలవరం నిర్మాణం ప్రశ్నార్థకమై, రాష్ట్రమే పాతాళానికి పడిపోయింది. జగన్ విధ్వంసం.. వినాశనంతో సర్వం కోల్పోయిన రాష్ట్రానికి, ప్రజలకు చంద్రబాబు 15 నెలల్లోనే ఊపిరి పోశారు.” అని మాజీమంత్రి, సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలకు సూచనలు

## అవకతవకలపై అప్రమత్తంగా ఉండాలి: స్పెషల్ ఆఫీసర్ గాయత్రీ దేవి

**మాచర్ల రూరల్: (లక్ష్యం న్యూస్ )**

రాబోయే మున్సిపల్ , పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు, అవకతవకలకు తావు ఇవ్వకుండా ప్రతి రాజకీయ పార్టీ అప్రమత్తంగా ఉండాలని పులిచింతల ప్రాజెక్టు కలెక్టర్, మాచర్ల నియోజకవర్గ ఎన్నికల స్పెషల్ అధికారిణి (ఈఆర్‌వో) డాక్టర్ గాయత్రీ దేవి కోరారు. ఎన్నికల నిర్వహణలో కీలకమైన ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ఆమె మంగళవారం మాచర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకు అధికారులు కృషి చేస్తున్నారని, దీనికి రాజకీయ పార్టీల సహకారం కూడా అవసరమని తెలిపారు. ప్రధానంగా ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా నమోదు కావడం, ఒకే పేరు రెండుచోట్ల ఉండడం, మరణించిన వారి పేర్లు తొలగించకపోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు అర్హులు ఎవరైనా ఉంటే, వారికి దరఖాస్తు చేయడంలో సహాయపడాలని కోరారు. అలాగే, బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వో) ఇంటింటి సర్వే సమయంలో వారికి సహకారం అందించాలని, ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. మండలాల వారీగా ఓటర్ల జాబితా సవరణ పురోగతి, ఫారం-6 (కొత్త నమోదు), ఫారం-7 (తొలగింపు), ఫారం-8 (సవరణ) దరఖాస్తుల స్థితిగతులను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్లు నిశితంగా పరిశీలించి, ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల తహసీల్దార్ కిరణ్ కుమార్, వెల్దుర్తి తహసీల్దార్ రాజశేఖర్, దుర్గి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్‌ఐ) శ్రీనివాసరావు, రెంటచింతల తహసీల్దార్తో పాటు వివిధ




రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల నియమావళి, ఓటర్ల నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అధికారి వివరించారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను, సలహాలను ఆమె ముందు ఉంచారు

# జోరుగా సాగుతున్న అమరావతి నిర్మాణం

# కూటమిప్రభుత్వ సుపరిపాలనలో గొప్ప గేమ్ ఛేంజర్ : ప్రత్తిపాటి

## పనుల పురోగతిలోని వేగానికి నేడు ముఖ్యమంత్రి ప్రారంభించిన సీఆర్డీఏ కార్యాలయమే రుజువు : ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అమరావతి నిర్మాణంపై కొందరు అసూయ చెందుతున్నారు. 2024లో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే రాజధాని పనులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల త్యాగాలను స్మరించుకుంటూ గత పాలకులు వారికి చేసిన ద్రోహం, అన్యాయాన్ని సరిచేస్తూ వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. వారి ఆర్థిక సమస్యలు పరిష్కరించి, వారి ప్రయోజనం కోసం ల్యాండ్ ఓనర్ షిప్ అనే పదం తొలగించారు. ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా అమరావతిని నిర్మించాలన్న తన కలల సాకారం దిశగా ముఖ్యమంత్రి నిర్మాణపనులపై శ్రద్ధ పెట్టారు. ఆయన ఆలోచనలు.. ప్రణాళిక బద్ధమైన కార్యాచరణకు నిదర్శనమే నేడు ఆయన చేతులమీదుగా ప్రారంభమైన సీఆర్డీఏ భవనం. వైకాపా పాలనలో ఎటుచూసినా విధ్వంసమే.. నేడు కూటమి పాలనలో వేగంగా సాగుతున్న పనులతో వెల్లివిరుస్తున్న వికాసం. నాడు అమరావతిని హేళన చేసిన వారు.. నేడు చంద్రబాబు నాయకత్వంలో ఆ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అసూయ చెందుతున్నారు.

**90 ప్రాజెక్టుల్లో 79 నిర్మాణ దశలో ఉన్నాయి...**

రాజధాని నిర్మాణంలో భాగమైన పలు ప్రధాన పనులు చురుగ్గా సాగుతున్నాయి. జోరుగా సాగుతున్న అమరావతి పనులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి అంకంలో గొప్ప ఛేంజర్ గా నిలిచే అవకాశముంది. మౌలిక వసతులు కల్పన, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ కార్యాలయాలు, రహదారులు, కాలువలు, రిజర్వాయర్ల వంటి నిర్మాణ పనుల్లో రోజురోజుకీ పురోగతి కనిపిస్తోంది. కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక మొత్తం 90ప్రాజెక్టులకు పాలనా అనుమతులు మంజూరు చేస్తే వాటిలో 79 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. మొత్తం పనులు వ్యయాన్ని ప్రభుత్వం సుమారు రూ. 54,693.09 కోట్లుగా నిర్ధారించింది. నిధుల సేకరణలో కేంద్రప్రభుత్వం దశలవారీగా సహాయసహకారాలు అందిస్తోంది. దానిలో భాగంగా తొలివిడతలో రూ. 2,787 కోట్లు మంజూరు చేసింది. అమరావతిని దేశంలోని ముఖ్య నగరాలకు



అనుసంధానిస్తూ కొత్త రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ ఆధ్వర్యంలో రూ.12,762.46 కోట్ల వ్యయంతో మొత్తం 19 ప్రాజెక్టులు, ఏడీసీఎల్ ద్వారా రూ.36,737.06 కోట్ల విలువైన మరో 60 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. నాలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 11 వేల మంది కార్మికులు రేయింబవళ్లు పనులు చేస్తున్నారు. వాతావరణం సహకరిస్తే 2027 నాటికి తొలిదశ పనులు పూర్తిచేయాలన్న పాలకుల లక్ష్యం ముందే నెరవేరే సూచనలు మెండుగా ఉన్నాయి." అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# వైసీపీ నాయకుల తీరు దొంగే దొంగ అని అరిచినట్టుగా ఉంది: గాదె

**గుంటూరు అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

ఈరోజు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు లాడ్జ్ సెంటర్లో ఉన్న గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో మద్యం విషయం బాగా తిరుగుతుందని, వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని, ఒక కొత్త పాలసీని తీసుకొచ్చి నాసిరకం మధ్యాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ అమ్మి ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారని అన్నారు. అలాగే సోమవారం రోజున ఉదయం వైసీపీ ఆధ్వర్యంలో నాసిరకం మద్యం ప్రభుత్వం అమ్ముతుందని నిరసన కార్యక్రమాలు చేసిన విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం చూసి నవ్వుకుందని అన్నారు. రాష్ట్ర ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని చూసి దొంగలే దొంగ అని అరిచినట్టుగా ఉందని భావించారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాళ్లకు నచ్చిన విధంగా మద్యం తయారుచేసి, రాష్ట్రంలో అమ్మారని, దాని ద్వారా వేలకోట్ల రూపాయలు సంపాదించారని ఎద్దేవ చేశారు. ఈ వేలకోట్ల రూపాయలు స్కాంకు సంబంధించిన ప్రతి ఒక్కరు అరెస్టు అవుతున్నారని, ఇప్పటికే కొంతమంది అరెస్ట్ అయ్యారని, ఇంకొంతమంది అరెస్ట్ అవ్వాల్సి ఉందని అన్నారు. ఒక స్కామ్ జరిగితే ఆ స్కాం మీద విచారణ జరపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని, దానిని కూడా వైసిపి నాయకులు కక్షపూరిత చర్యలను చెప్పటం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. సోమవారం ఉదయం వైసిపి నాయకులు చేసిన కార్యక్రమం బూడిదలో పోసిన పన్నీరుల మారిందని, నిన్న సాయంత్రం జనార్ధన్ రావు ఇచ్చిన వాంగ్మూలంతో నివ్వెర పోవడం వారి వంతు అయిందని అన్నారు. ఆ వాంగ్మూలంలో చాలా స్పష్టంగా



వైసీపీ నాయకుడు జోగి రమేష్ చేయమంటేనే తను చేసినట్లుగా జనార్దన్ రావు స్పష్టంగా చెప్పాడని, అది విని కూడా వైసిపి నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. జోగి రమేష్ అనే వ్యక్తి మాట్లాడుతూ జనార్దన్ రావు అనే వ్యక్తి తన ఇంటి దగ్గర వ్యక్తి అని, చిన్నతనం నుంచి పరిచయం ఉందని చెప్తూనే అతనికి నాకు సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలాగే తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని, వంగవీటి రంగా అభిమానిని తన జోలికి వస్తే ఎవరు ఊరుకోరని చెప్పడం చూస్తేనే వారి అభద్రతాభావాన్ని సూచిస్తుందని అన్నారు. బీసీ కులానికి చెందిన వ్యక్తిని అని చెప్పుకునే ఈ జోగి రమేష్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గానీ, మంత్రిగా ఉన్న సమయంలో గానీ ఏ ఒక్క బీసీ కులస్తుడికైనా ఉపయోగపడ్డాడా అని సూటిగా ప్రశ్నించారు. అలాగే వంగవీటి రంగా అభిమానులకు జోగి రమేష్ కి సంబంధం ఏంటని, ఏదో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి తనకు తాను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం మీద మాట్లాడుతూ చంద్రబాబు గారు మరియు వారి కుటుంబం గురించి వృధా మాటలు మాట్లాడుతూ, చంద్రబాబు గారింట్లో చిన్నపిల్లల దగ్గర నుంచి ఆడవాళ్ళ దాకా అందరి గురించి ప్రస్తావించటం వారికి తగదని హితవు పలికారు. అలాగే ఆయన మీద ఆయన కుమారుడు మీద కక్షపూరిత చర్యలు కూటమి ప్రభుత్వం చేస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో ఏ విధంగా ఆయన మరియు వారి కుమారుడు స్థలాల కబ్జా విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూశారని అన్నారు. అలాగే వైసిపి నాయకులు జోగి రమేష్ గారు కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేయాలనే దురుద్దేశంతోనే ఆయన సన్నిహితుడైన జనార్దన్ రావు చేత మద్యం తయారు చేయించి, వారే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి పట్టించి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ఒక కుటీల ప్రయత్నం చేశారని అన్నారు. అది చివరికి వారి మెడకే చుట్టుకుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు, అభివృద్ధిని సంక్షేమాన్ని సమపాళ్లలో చేస్తూ కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అవి చూసి ఓర్చుకోలేని వైసీపీ నాయకులు వారికి తెలిసిన పద్ధతిలో ఇలాంటి చర్యలు చేపడుతున్నారని అన్నారు. అలాగే మాజీ మంత్రివర్యులు రోజా గారు కూడా లేనిపోని ఆరోపణలు చేసి తాను కూడా రాజకీయాల్లో ఉన్నానని, తన అస్తిత్వం పోకుండా పవన్ కళ్యాణ్ గారి మీద మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మారి, ప్రభుత్వాన్ని నడిపే విషయంలో సహకరించాలని కోరారు. లేదంటే రాష్ట్ర ప్రజలందరూ గత ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఇంకా దారుణంగా తీర్పిస్తారని హితవు పలికారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ జనసేన పార్టీ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, జనసేన నాయకులు పాపాబత్తిన లింగేశ్వర రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లేని పథకాల పేరుతో మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

# దళారుల ఉచ్చులో పడవద్దు: తహసీల్దార్ కిరణ్ కుమార్ హెచ్చరిక

**మాచర్ల అక్టోబర్ 14 (లక్ష్యం న్యూస్)**

లేని సంక్షేమ పథకాలు ఉన్నట్లుగా చిత్రీకరించి ప్రజలను మోసగిస్తే ఉపేక్షించేది లేదని తహసీల్దార్ కిరణ్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. అమాయక మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి డబ్బులు దండుకుంటున్న కేటుగాళ్లకు ఆయన గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సంక్షేమ పథకానికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కొందరు దుండగులు ప్రచారం చేయడంతో, భారీ సంఖ్యలో మహిళలు సోమవారం కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో పరిస్థితిని పర్యవేక్షించిన తహసీల్దార్ కిరణ్ కుమార్ స్వయంగా మహిళలకు అవగాహన కల్పించారు.

**దళారుల మాట నమ్మవద్దు:**

కొందరు మాయగాళ్లు అమాయక మహిళలను టార్గెట్ చేస్తూ,



వారి వద్ద నుంచి డబ్బులు కొల్లగొడుతున్నారని తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంక్షేమ పథకాలు విడుదల చేసినప్పుడు తాము పత్రికల ద్వారా తెలియజేస్తామని, అదేవిధంగా సచివాలయ సిబ్బంది ద్వారా కూడా పూర్తి సమాచారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, వారికి



డబ్బులు ఇచ్చి ఇబ్బందులకు గురి కావద్దని తాసిల్దార్ కిరణ్ కుమార్ మహిళలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఎటువంటి దరఖాస్తులు స్వీకరించడం లేదని, దళారుల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు

# అంగన్వాడీల రాజీనామాలకు ఒత్తిడి తేవద్దు

**చిన్నఉద్యోగుల పట్ల సహృదయంతో వ్యవహరించాలి**

**మానసికంగా కుంగిపోతున్న అంగన్వాడీలు**

**సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయండి**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

అంగన్వాడీ టీచర్లు ఆయాల చేత బలవంతపు రాజీనామాలు చేయించాలని రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని, చిన్న ఉద్యోగుల పట్ల నాయకులు సహృదయంతో వ్యవహరించాలని సిఐటియు అనుబంధ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.మల్లేశ్వరి, అధ్యక్షురాలు ఎ. లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి డి.శాంతమణి అన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మాచర్ల ఐసిడిఎస్ పరిధిలోని ఐదు మండలాల్లో ని అంగన్వాడీ సెంటర్లను సందర్శించిన యూనియన్ జిల్లా నాయకులు వర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మల్లేశ్వరి, లక్ష్మీప్రసన్న, శాంతమణిలు మాట్లాడుతూ మాచర్ల ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు రాజకీయ వేధింపులకు గురవుతున్నారన్నారు. వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డి గూడెంలో రాజకీయ నాయకులు ఇద్దరు ఆయాలను విధులు నిర్వహించకుండా ఆపారని, ఆ స్థానాల్లో వారి మనుషుల చేత పనులు చేయిస్తున్నారన్నారు. ఆ ఇద్దరు ఆయాలు ప్రతి రోజు అంగన్వాడీ సెంటర్కు వెళుతూనే వున్నారని, ఆగష్టు నెల నుండి వారికి జీతాలు కూడా వేయటం లేదన్నారు. ఉన్నతాధికారుల వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు. ఎంత ఒత్తుళ్లు చేసినా ఎవరూ రాజీనామాలు చేయద్దని, ఇబ్బందులుంటే తమకు ఫోన్లు చేయాలని యూనియన్ అండగా వుంటుందని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు వెనక్కి ఇప్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా యూనియన్ ఉద్యమం చేసి ఫోన్లు తిరిగి ఇప్పించిదని, ఆ సమయంలో జరిగిన చర్చల్లో కొన్ని సమస్యలు కమీషనర్ దృష్టికి తీసుకుపోగా పరిష్కరిస్తామని హామీ నిచ్చారని తెలిపారు. అయితే క్షేత్ర స్థాయిలో అవే సమస్యలు ఉన్నాయన్నారు. ఆరు రిజిష్టర్లు రాస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పిందని, కానీ వర్కర్ల చేత 11 రిజిష్టర్లు రాయిస్తున్నారన్నారు. అధికారుల విజిట్లో 11 రిజిష్టర్లను పరిశీలిస్తున్నారని, ఇది టీచర్లకు అధిక భారమవుతుందని, మానసికంగా కుంగి పోతున్నారని చెప్పారు. రిజిష్టర్లు కూడా ప్రభుత్వం ఇవ్వటం లేదని, కార్యకర్తలే వెయ్యి రూపాయాలు సొంత డబ్బు వెచ్చించి రిజిష్టర్లను కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. ఎటువంటి నిబంధనలు లేకుండా మున్సిపాలిటి పరిధిలో రూ.6వేలు, రూరల్ పరిధిలో రూ.2వేలు అంగన్వాడీ సెంటర్లకు అద్దె చెల్లించాలి కానీ అవిధంగా అద్దె ఇవ్వటం లేదన్నారు. మూడు నెలలుగా అద్దెలు కూడా ఇవ్వడం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారం కొరకు 42 రోజులు చేసిన నిరాహారదీక్ష టెంట్లకు వచ్చి నేటి పాలకవర్గ నాయకులు సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారన్నారు. కొన్ని హామీలపై 6 జీవోలు సాధించుకున్నామని, అయితే తమ ప్రధాన డిమాండ్ జీతాలుపెంపు జరగలేదన్నారు. జీతాలు పెంచాలని, కొత్త ఫోన్లు ఇవ్వాలని, సూపర్ వైజర్లు విజిట్స్ ఎక్కువ చేసి అంగన్వాడీ సెంటర్లను సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేటి సమస్యలకు సోషలిజమే సరైన మార్గం నేటి సమస్యలకు సోషలిజమే సరైన మార్గమని, యావత్తు కార్మికవర్గాన్ని ఐక్యపరిచి, పెట్టుబడిదారీ విధానాన్ని



మాట్లాడుతున్న అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు మల్లేశ్వరి, లక్ష్మీప్రసన్న, శాంతమణి

కూల్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించటమే సిఐటియు లక్ష్యమని, మొదటిసారిగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రధం చేయాలి సిఐటియు అనుబంధ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.మల్లేశ్వరి, అధ్యక్షురాలు ఎ. లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి డి.శాంతమణి పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో డిసెంటర్ 31 నుండి జనవరి 4 వరకు మహాసభలు జరుగుతాయని, 4న ఆర్కే బీచ్లో మహాసభ జరుగుతుందని దానికి అన్ని రాష్ట్రాల నుండి ముఖ్యనాయకులు హాజరవుతారన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాయని, 29 కార్మిక చట్టాలు మార్పుచేసి 4 లేబర్ కోడ్లు తెచ్చిందన్నారు. కార్పోరేట్లకు దోచిపెట్టేందుకు ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. మహా సభల్లో గత మూడు సంవత్సరాల్లో చేసిన పోరాటాలపై సమీక్ష నిర్వహించి, వచ్చే మూడేళ్ళలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, పరిష్కారానికి చేయాల్సిన పోరాటాలుపై తీర్మాణాలు చేస్తారన్నారు. అంగన్వాడీలు కార్యకర్తలు, సహాయకులు పెద్దఎత్తున మహాసభల్లో పాల్గొని సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ హజ్రా, మాచర్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు జె. జయలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హరి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి బంగారం అదృశ్యం పై సమగ్ర విచారణ చేపట్టాలి

## వైసిపి మండల అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి




**పెదకాకాని, అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

పెదకాకానిలోని శ్రీ గంగా భ్రమరాంబ శ్రీ మల్లేశ్వర స్వారి దేవస్థానంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారి కి సంబంధించిన 30 గ్రాముల బంగారం అదృశ్యం అవటంపై సమగ్ర విచారణ చెయ్యాలని. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మిరియాల మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు నెలల నుంచి కనిపించని బంగారం రాత్రికి రాత్రే ఎట్లా కనపడిద్ది దీనిపై గ్రామ ప్రజలకు, భక్తులకు అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. కావున దీనిపై సమగ్ర విచారణ చేయాలని మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలిపారువైఎస్ఆర్సిపి నాయకులు బండ్లమూడి భాను ప్రకాష్ పెండెంవిజయబాబు తాతినేని నాగేశ్వరావు ఆలూరి వెంకట్రావు దానబోయిన నాగేశ్వరరావు ఎడ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# చిన్నారులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**నాదెండ్ల అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

మండలం లోని సంక్రాంతిపాడు గ్రామ వాస్తవ్యులు విప్పర్ల అశోక్ కుమార్ కుమార్తె– కుమారుడి నూతన వస్త్ర బహుకరణ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై చిన్నారులు అవనిజ – రత్న ప్రణీత్ లను ఆశీర్వదించరు. ఈ వేడుకలో వారి వెంటమామిళ్ళపల్లి శ్రీనివాస్,అచ్చయ్య, కోయ సీతారామయ్య, మలినేని సీతారామయ్య, గుంటి శరత్, తప్పెట రాయల్, తప్పెటరాజు, గారపాటి కుమార్ తదితరులున్నారు.

# కల్తీమద్యంపై మాట్లాడే హక్కు వైసిపికి లేదు : యాగంటి




మాట్లాడుతున్న మల్లికార్జునరావు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

కల్తీమద్యంపై మాట్లాడే హక్కు వైసిపికి లేదని మాచర్ల మార్కెట్యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలోనే నకిలీ మద్యం దందా మొదలైందని, రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో నకిలీ మద్యం వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా లిక్కర్ స్కామ్కి పాల్పడ్డారని, డిజిటల్ పేమెంట్స్ తీసుకోకుండా వేల కోట్లు దోపిడీ చేశారని దుయ్యబట్టారు. నకిలీ మద్యం దందా బయటపడిన వెంటనే సీఎం చంద్రబాబు యాక్షన్ తీసుకున్నారని, ప్రస్తుతం సిట్ విచారణ జరుగుతోందని దీని ప్రమేయం వున్న ఎవ్వరినీ టిడిపి కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరారావు, దుబ్బాకల ప్రసాద్ రావు, రఫీ,స్వామి, పిన్నంశెట్టి కృష్ణ, శ్యామరాజు పురం బుజ్జి,మస్తాన్, ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

# విద్యుత్ అదాలత్కు విశేష స్పందన: 35 ఫిర్యాదులు నమోదు

## తక్షణమే 8 సమస్యల పరిష్కారం



**మాచర్ల : (లక్ష్యం న్యూస్ )**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల అదాలత్కు విశేష స్పందన లభించింది. ఈ సదస్సులో మొత్తం 35 సమస్యలు నమోదు అయ్యాయి.ఏపీ .సీపీ.డీసీ.ఎల్, విజయవాడకు చెందిన సీజీఆర్ఎఫ్ ఛైర్పర్సన్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వినియోగదారులు తమ కరెంటు బిల్లుల, లోవోల్టేజీ, కొత్త కనెక్షన్లు, ఇతర సమస్యలను నేరుగా అధికారులకు విన్నవించారు. అధికారులు స్వీకరించిన 35 ఫిర్యాదుల్లో 8 సమస్యలను అక్కడికక్కడే తక్షణమే పరిష్కరించారు. మిగిలిన 27 సమస్యలు ఎక్కువగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల మార్పు (షిఫ్టింగ్)కు సంబంధించినవిగా గుర్తించారు. ఈ సమస్యలకు అవసరమైన ఎస్టిమేషన్లు వేసి, వినియోగదారులు నిర్ణీత మొత్తాన్ని చెల్లించిన అనంతరం పనులు పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు ఆర్సీహెచ్ శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా పర్యవేక్షక అధికారి డాక్టర్ పి. విజయకుమార్, సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ బి. వెంకటేశ్వరరావు, మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. సింగయ్య తో పాటు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ రామయ్య ,ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకు ప్రాధాన్యం ఆర్డీవో కె. బాలకృష్ణ



**నందిగామ అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా కొనుగోలు చేపట్టాలని ఆర్డీవో శ్రీ కె. బాలకృష్ణ సూచించారు. ఆర్డీవో గారు మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు సాఫీగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రైతులకు తేమ శాతంపై అవగాహన కల్పించాలని, తెలిపియున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం రవాణా వాహనానికి జియో ట్యాగింగ్ చేయడం తప్పనిసరి అని, రవాణా సమయంలో ట్రక్ షీట్లను సక్రమంగా రూపొందించాలని సూచించారు. అలాగే రైతు సేవా కేంద్రాలు (RSKs) వద్ద రైతులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలు అందజేయాలని తెలిపారు. ధాన్యం unloadingలో జాప్యం జరగకుండా, మిల్లర్లతో సమన్వయం కలిగి, ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతుల ప్రయోజనాలను కాపాడడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని కచ్చితంగా పర్యవేక్షించాలని, ప్రతి దశలో పారదర్శకతను పాటించాలని ఆర్డీవో గారు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్లు (జగ్గయ్యపేట, నందిగామ), ఎంఏఓలు, సివిల్ సప్లైస్ డీటీలు, కస్టోడియన్ అధికారులు, PACS సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.– ఆర్డీవో కె. బాలకృష్ణ, నందిగామ

# 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా

## రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

**విజయవాడ, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కెలెటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ప్రస్తుతం ఆర్ఈ కాలనీలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌ను తొలగించి.. ఆ స్థలాన్ని కూడా అభివృద్ధికి వాడుకోనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. ఇక్కడ విమానాశ్రయంతో సమానమైన సౌకర్యాలు కల్పించనున్నారు.విజయవాడ స్టేషన్ 84 వేల చదరపు మీటర్లలో ఉంటుంది. ఆధునీకికరణలో భాగంగా రైల్లే స్టేషన్లో కొత్తగా 2, 3 ప్లాట్‌పారాలు రానున్నాయి. లిఫ్టుల సంఖ్య 20కి పెరగనుండగా.. ఎస్కెలెటర్ల సంఖ్య 15కు పెరగనుంది. 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఇందుకు గాను సుమారు రూ.661.11 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ ఆధునికీకరణ ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు అధితకారులు. స్టేషన్‌ను మరింత విశాలంగా, ఆధునికంగా మార్చడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పులతో విజయవాడ రైల్వేస్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

# బాలయ్యకు మంత్రి పదవి...?

**అనంతపురం, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ తర్వాత ఎవరూ అంటే.. తప్పకుండా బాలకృష్ణ అని సమాధానం వస్తుంది. ప్రస్తుతం నందమూరి కుటుంబం నుంచి రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నది ఆయనే. ఒక విధంగా చెప్పాలంటే పదవులు ఆశించకుండా పార్టీలో ఉంటూ వస్తున్నారు బాలయ్య. నందమూరి కుటుంబాన్ని జనాలు గుర్తించుకునే విధంగా ఉండడం కోసమే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా హిందూపురం నుంచి మూడుసార్లు గెలిచారు. 2019 జగన్ ప్రభంజనంలో సైతం గట్టిగానే నిలబడ్డారు బాలకృష్ణ. అందుకే 2024 ఎన్నికల్లో గెలిచేసరికి ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ ఒకవైపు సీఎం గా చంద్రబాబు ఉండగా.. లోకేష్ మంత్రిగా ఉన్నారు. సమీకరణల దృష్ట్యా బాలకృష్ణకు చాన్స్ లేదు. అలాగని తనకు మంత్రి పదవి కావాలని బాలకృష్ణ ఎన్నడూ కోరలేదు. కనీసం ఒక్క పని కోసం గురించి కానీ.. పదవి కోసం కానీ పట్టుబట్టే గుణం కాదు నందమూరి బాలకృష్ణ ది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల క్రమంలో నందమూరి బాలకృష్ణ మంత్రిగా చూడాలనుకుంటున్నారు అభిమానులు. అందుకే తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. తాజాగా హిందూపురంలో సైతం అభిమానులు ఇదే డిమాండ్ చేశారు. కానీ బాలకృష్ణ మాత్రం సున్నితంగా స్పందించారు.2014లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు నందమూరి బాలకృష్ణ. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు, అటు తరువాత నందమూరి హరికృష్ణ ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. అక్కడ నందమూరి కుటుంబానికి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే బాలకృష్ణ ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. 2014లో నందమూరి బాలకృష్ణ గెలవడం.. టిడిపి అధికారంలోకి రావడంతో తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని అంచనా వేశారు. కానీ తనకు రాజకీయాల కంటే సినిమాలే మొదటి ప్రయారిటీ అన్నట్టు బాలకృష్ణ వ్యవహరించారు. పైగా నారా లోకేష్ అప్పుడే మంత్రి అయ్యారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు సరికాదని భావించి బాలకృష్ణ కూడా మంత్రి పదవి కోసం డిమాండ్ చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ రాజకీయ ఎదుగుదల కోసమే బాలకృష్ణ వెనక్కి తగ్గారన్న టాక్ అప్పట్లో ఉండేది. ఇప్పుడు కూడా బాలకృష్ణ పార్టీ కోసం ఉన్నారే తప్ప పదవుల కోసం కాదన్నట్టు ఉంటారు.సినీ పరిశ్రమలో మెగా కుటుంబం వర్సెస్ నందమూరి కుటుంబం అన్నట్టు ఉండేది. అభిమానుల మధ్య వైరుధ్యం ఉండేది. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో పవన్ నేతృత్వంలోని జనసేన కీలకపాత్ర పోషించింది. పవన్ టిడిపి తో కలిసి పని చేశారు. కష్టకాలంలో కూడా చంద్రబాబు కుటుంబానికి అండగా నిలిచారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ కంటే చిత్ర పరిశ్రమలో బాలకృష్ణ సీనియర్. రాజకీయంగా కూడా ఒకరకంగా సీనియర్. అయితే అదే సమయంలో పవన్ పట్ల గౌరవభావంతో ఉన్నారు బాలకృష్ణ. కానీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఆయనను మంత్రి పదవిలో చూడాలనుకుంటున్నారు. ఒక అడుగు ముందుకేసి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఇచ్చారు.. తమ అభిమాన నాయకుడికి ఎందుకు ఇవ్వరన్న ప్రశ్న కూడా వినిపించింది. కానీ పదవి కోసం ఎన్నడు బాలకృష్ణ రియాక్ట్ కాలేదు. పార్టీ కోసం ఆయన పని చేస్తూ వచ్చారు. సింహభాగం సినిమాలకు కేటాయిస్తూ.. హిందూపురం శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు.తాజాగా తన సొంత నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు నందమూరి బాలకృష్ణ. సోమవారం ఉదయం బాలయ్య స్థానికులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఓ పాఠశాలలో విద్యార్థులను కలిసేందుకు బాలయ్య కారులో వెళ్తుండగా కొంతమంది అభిమానులు రోడ్డుకు అడ్డంగా నిల్చున్నారు. బాలయ్యను మంత్రిగా చూడాలని ఉందంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వారిని చూసి కారు దిగిన బాలయ్య ఏది మాట్లాడకుండా నవ్వుతూ సముదాయించే ప్రయత్నం చేయబోయారు. దేనికైనా సమయం వస్తుందని కార్యకర్తలకు నచ్చజెప్పి అందరికీ. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# జీవన ఎరువుల వాడకంతో

## పోషకాల లభ్యత అధికం



**యడ్లపాడు అక్టోబర్ 14 లక్ష్యం న్యూస్**

ప్రతి పంట లో జీవన ఎరువులను వాడట ద్వారా పంటకు కావలసిన పోషకాల లభ్యత అధికముగా ఉండి ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చుని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ ఎం నగేష్,ప్రధాన శాస్త్ర వేత్త డాఎ పి.వి. సత్య గోపాల్ తెలియ జేశారు. జీవన ఎరువుల ప్రాముఖ్యతపై జరుగుతున్న వారోత్సవాల లో భాగంగా యడ్లపాడు లో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో మీరు మాట్లాడుతూ జీవన ఎరువులు వాడటం వల్ల దాదాపు 25 శాతం రసాయన ఎరువుల వాడకాన్ని తగించుకోవడం తోపాటుగా భూసారం పెంపొంది, పంటలు జీవన వైవిధ్యాన్ని పెంపొందించడం ద్వారం తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, నాణ్యత తో కూడిన దిగుబడి సాధించ వచ్చని తెలియజేశారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా తయారయే అజోస్పైరిల్లమ్, ఫాస్ఫా బ్యాక్టీ రియం, వామ్ వంటి జీవన ఎరువులు రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నా యని తెలియజేశారు. గాలిలోని నత్రజని స్థిరీకరించి పంట కు అందుబాటు లోకి తేవడం, భూమిలో అందు బాటులో లే నటు వంటి భాస్వరం, ప్లాటాష్ వంటి పోష కాలను మొక్కలకు అందుబాటులోకి తేవడం అలాగే రోగనిరోధకశక్తి పెంపొందడం ఒంటి అంశాలలో జీవన ఎరువులు ప్రధాన పాత పోషిస్తాయని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతా దేవి, అభ్యుదయ రైతుపోపూరి శివరామకృష్ణ, 30 మంది రైతులు, గామీణ అవగాహన కృషి అనుభవ పథకంలో భాగంగా యడ్లపాడు లో ఉన్న బాపట్ల వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు

### నకిలీ మద్యం తయారీ కుంభకోణానికి వ్యతిరేకంగా

# నరసరావుపేటలో కదం తొక్కిన వైసిపి మహిళా లోకం

- నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు ఈ రాష్ట్రాన్ని మధ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చారు
- యూరియా మరియు మద్యం మీదే టిడిపి నాయకులు. బతుకుతున్నారు
- నకిలీ మద్యం తయారీ వ్యవహారం పై తక్షణమే సిబిఐ ఎంక్వయిరీ వేయాలి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే రాజీనామా చేయాలి నకిలీ మద్యం తయారీ వ్యవహారం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసన ర్యాలీలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి








**నరసరావుపేట అక్టోబర్ 14 (లక్ష్యం న్యూస్)::**

నకిలీ మద్యం తయారీ పై పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు రోడ్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి ప్రకాష్ నగర్ లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన నిరసన ర్యాలీలో మహిళలోకం కదం తొక్కింది. ఈ సందర్భంగా గోపిరెడ్డి నకిలీ మద్యం తయారీ వ్యవహారంపై బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై సిబిఐ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని కోరుతూ ఎక్సైజ్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు . అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ సారా తయారీ కుంభకోణం మీద జరుగుతున్న పరిణామాల పై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు నరసరావుపేటలో నిరసన ర్యాలీ చేయడం జరిగిందని ,నారావారి సారాను వెంటనే నిషేధించాలని, నారా వారి కల్తీ మద్యం తయారీ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కొద్దిరోజుల క్రితం అన్నమయ్య జిల్లా ములకల చెరువు లో పట్టుబడిన నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయచంద్రారెడ్డి మరియు విజయవాడకు చెందిన జనార్ధన్ రావు A 1,A2 లు ,వీరు మూడు యంత్రాలు పెట్టి 45 లక్షల లీటర్ల మద్యాన్ని స్పిరిట్ మరియు రంగులు కలిపి బ్రాండెడ్ లేబుళ్ళు వేసి ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల కాలంలో రాష్ట్ర మంతా పాల ట్యాంకర్లు మరియు వాటర్ ట్యాంకర్లలో 48 కోట్ల మద్యం బాటిళ్లను తరలించి, 70 వేల బెల్టు షాపులు ద్వారా అమ్మకాలు జరిపి సుమారు 48 వేలకోట్ల రూపాయలు అక్రమంగా అర్జించారని, ఈ అక్రమార్జనలో నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ లకు 30% వాటా అందిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా మద్యాన్ని అమ్మకాలు జరిపితే, చంద్రబాబు నాయుడు 70 వేల బెల్టు షాపుల ద్వారా గ్రామాల్లో ఇంటింటికి మద్యాన్ని డోర్ డెలివరీ చేశాడు. జగన్మోహన్ రెడ్డి పదివేల సచివాలయాలు కట్టించి ప్రజలకు సేవ చేస్తే, నారా చంద్రబాబు నాయుడు 70000 బెల్టు షాపులు పెట్టి మద్యాన్ని డోర్ డెలివరీ చేశాడని, ఈ రాష్ట్రాన్ని మధ్యంధ్రప్రదేశ్ గా మార్చారని ఆరోపించారు. టిడిపి నాయకుడు జయచంద్ర రెడ్డి వైసీపీ కోవర్ట్ అని తెలుగుదేశం నాయకులు ఇప్పుడు అంటున్నారని, మరి వైసీపీ కోవర్ట్ అయితే తంబళ్లపల్లి టిడిపి టికెట్ ఎందుకు ఇచ్చావు చంద్రబాబు నాయుడు సిగ్గులేదా నీకు? అని ప్రశ్నించారు. ఈ కూటమి ప్రభుత్వ హయాం లో తయారైన నకిలీ మద్యం తాగి ఎంత మంది ప్రజలు చని పోతున్నారో ఈ రాష్ట్ర ప్రజలు గుర్తుంచు కోవాలని, ఈ నారా వారి కల్తీ మద్యం కేసును వైసిపి నాయకులు జోగి రమేష్ మీద మలిపే ప్రయత్నం చేస్తున్నారని ఇది దారుణమైన విషయమని, చంద్రబాబు నాయుడూ..నీవు నిజంగా రాజకీయ నాయకుడు అయితే తప్పు ఒప్పుకొని ,ఎవరైతే ఈ నకిలీ మద్యం తయారీలో దోషులు ఉన్నారో ,వారి మీద చర్యలు తీసుకొని శిక్షించాలని, కేవలం నీ ప్రభుత్వం భ్రష్టు పట్టి పోతుందని ,ప్రజలు ఈ ప్రభుత్వాన్ని అసహ్యించుకుం టున్నారని,ఈ నిందను వైసిపి పార్టీకి చెందిన జోగి రమేష్ మీద తిప్పి కొడతావా? సిగ్గులేదా నీకు ?అని ప్రశ్నించారు.సురేంద్ర నాయుడు అనే a3 వ్యక్తి గతంలో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తి అని 2014లో చంద్రబాబు నాయుడు క్షమాభిక్ష పెట్టి ఇతనిని జైల్లో నుంచి బయటకు తీసుకొచ్చారని,ఈ ముగ్గురు టిడిపి తొత్తులను తెరమీదకు తీసుకొచ్చి జోగి రమేష్ మీద నిందలు మోపుతున్నారని, కేవలం మైలవరంలో కల్తీ మద్యం డంపును పట్టుకున్నాడని అక్కస్సుతోనే జోగి రమేష్ మీద ఈ విధంగా నిందలు వేస్తున్నారని తెలియజేశారు . ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ,డాక్టర్లు ఉద్యోగస్తులు ,వాలంటీర్లు విద్యార్థులు మరియు రైతులు ప్రతి ఒక్కరు రోడ్డు ఎక్కు తున్నారని, ఈ ప్రభుత్వంలో ఎవరు బాగు పడలేదని, టిడిపి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేస్తుంది అభివృద్ధి కాదని ,కేవలం ఈ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం చేస్తున్న పని గ్రామాల్లో వచ్చిన యూరియాను అమ్ముకోవడం మరియు మద్యాన్ని అమ్ముకోవడం అని, బెల్ట్ షాపులు పెట్టించి ఒక్కొక్క షాపు నుంచి నెలకు రెండు నుంచి ఆరు లక్షల రూపాయలు టిడిపి నాయకులు వసూలు చేస్తున్నారని ,రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, కేవలం యూరియా మరియు మద్యం మీద టిడిపి నాయకులు బతుకుతున్నారని. నకిలీ మద్యం తయారీ వ్యవహారం పై రాష్ట్రప్రభుత్వం సిట్ దర్యాప్తుకు ఆదేశించారని, సిట్ అంటే చంద్రబాబు నాయుడు సిట్ అంటే సిట్టు స్టాండ్ అంటే స్టాండ్ అనే సంస్థ అని ,ఈ సంస్థ మీద ప్రజలకు నమ్మకం లేదని, తక్షణమే ఈ నకిలీ మద్యం తయారీ వ్యవహారం పై సిబిఐ దర్యాప్తు వేయాలని ,ఈ నకిలీ మద్యం వ్యవహారంలో తెర వెనుక ఎవరున్నారో బయటకు తీయాలని, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తక్షణమే రాజీనామా చేసి నిష్పాక్షిగా దర్యాప్తుకు సహకరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్,జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్

**ఈరోజు కలెక్టర్ ఆఫీసు నందు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్ అధ్యక్షతన జిల్లా మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం జరిగింది**






**నరసరావుపేట అక్టోబర్ 14 (లక్ష్యం న్యూస్)::**

ఈ సమావేశం నందు ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన గంజాయి హాట్‌స్పాట్ లపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసినట్లు,మాదక ద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల్లో ఉన్న అనుమానిత వ్యక్తుల నివాస ప్రాంతాలను అధికారులు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిర్మించి ఉన్న భవనాలు,ఖాళీగా వదిలివేసిన భవనాలలో కార్యకలాపాలపై నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదై,ఎక్కువ మొత్తంలో గంజాయి సరఫరా చేస్తూ లేదా అమ్ముతూ దొరికిన వారి ఆస్తులు జప్తు చేస్తామన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు స్కూళ్ల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యా సంస్థలలో ఈగిల్ క్లబ్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. డీ-అడిక్షన్ సెంటర్లు, పునరావాస సహాయం కోసం అవుట్‌రీచ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఏరియా హాస్పిటల్ నందు ఉన్న డీ-అడిక్షన్ సెంటర్, కొత్తగా ఏర్పాటైన డీ-అడిక్షన్ సెంటర్ నందు అవసరమైన సిబ్బందిని నియమించాలని DMHO రవి ని కోరారు.మాత జ్ఞానమ్మ డీ-అడిక్షన్ సెంటర్ ను సైకియాట్రిస్ట్ నెలకు రెండు సార్లు విజిట్ చేయాలన్నారు. మాదక ద్రవ్య దుర్వినియోగ నిర్మూలన లో బాధ్యతాయుతమైన అన్ని శాఖల సమన్వయంతో చురుకుగా పాల్గొనాలన్నారు. మాదక ద్రవ్యాల పై అవగాహన ఇంటర్ - డిపార్ట్‌మెంటల్ సహకారంతో వీలైనన్ని ఎక్కువ అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరియు ప్రజలలో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చైతన్యం కలిగించాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ కృతిక శుక్ల ,ఎస్పీతో పాటు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ రవి, DCHS జి.పి.ఎస్ రాజు, ఏ.జి.అండ్ ఎం.సి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమాదికారి ఎం. ఉమాదేవి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, ఎస్.వి.నాగేశ్వర రావు నాయక్, డి సి జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి ఏ.పి గోపిరెడ్డి, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సునీత గారు,SB CI -2 పి.శరత్ బాబు, ఈగల్ సెల్ ఎస్పై శామ్యూల్ రాజీవ్, పాల్గొన్నారు.

# నోబెల్ వారికే ఎందుకొస్తాయి...

**న్యూఢిల్లీ, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు నోబెల్ బహుమతి. మానవాళికి అత్యుత్తమ సేవా అందించిన వ్యక్తులకు, సంస్థలకు ఈ నోబెల్ బహుమతిని అందిస్తారు. చేయడానికి చెందిన ప్రఖ్యాత శాస్త్రవేత్త, పారిశ్రామికవేత్త అయిన ఆల్ఫ్రేడ్ బెర్నడ్ నోబెల్ 1867లో డైనమైట్ ను కనుగొన్నారు. దీని ద్వారా ఆయన అత్యధికంగా డబ్బులు సంపాదించారు. అయితే ఆయన కనుగొన్నది డైనమైట్ దేనినైనా విధ్వంసం చేస్తుంది. తాను కనుగొన్నది విధ్వంసం చేసేది అని బాధపడ్డాడు. నీతో 1896లో ఆయన మరణించే ముందు తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని ఓ ట్రస్ట్ కు రిజర్వ్ చేశాడు. ఈ డబ్బు పై వచ్చే వడ్డీతో మానవాళికి ప్రయోజనకరమైన కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని తన వీలునామాలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1900వ సంవత్సరంలో నోబెల్ పేరు మీద ఫౌండేషన్ స్థాపించారు.1901 లో మొదటిసారి నోబెల్ బహుమతిని ప్రదానం చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కువ శాతం యూదులకు మాత్రమే నోబెల్ శాంతి బహుమతులు వస్తున్నాయి? అలా ఎందుకు?నోబెల్ బహుమతి చరిత్రను పరిశీలిస్తే సుమారు 22 శాతం వరకు యూదులకే వచ్చింది. ప్రపంచ జనాభాలో యూదుల శాతం 0.2 శాతం మాత్రమే. కానీ వారి నిష్పత్తి కంటే 100 రేట్లు ఎక్కువగా బహుమతులు గెలుచుకోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. యూదుల్లో విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. చిన్నప్పటి నుంచే చదవడం, రాయడం వంటివి నేర్చుకుంటారు. మిగతా వారి కంటే వీరిలో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచంలో యూదులు ఏదైనా అధ్యయనం చేస్తే అది పక్కాగా ఉంటుంది. ప్రతి విషయాన్ని వారు గుడ్డిగా నమ్మరు. దానిపై పరిశోధనలు చేసి అసలు విషయం తెలుసుకుంటారు. విమర్శనాత్మకంగా ఆలోచన చేసి సరికొత్త ఆవిష్కరణలకు ప్రయత్నిస్తారు.సమాజంలో యూదుల బహిష్కరణ ఎక్కువగా ఉంటుంది. 2000 సంవత్సరాలుగా వీరు ప్రపంచవ్యాప్తంగా చెల్లా చెదరయ్యారు. ఇలా ఎక్కువగా వివక్షకు గురి కావడంతో కసి పెంచుకొని అనుకున్నది సాధించేలా ముందుకు వెళ్లారు. యూదులకు ఒకచోట ఉండడం అసలు ఇష్టం ఉండదు. సాంప్రదాయ వృత్తులకు వీరు దూరంగా ఉండి ఎక్కువగా జ్ఞానం పైనే దృష్టి పెడతారు. వీరిని ఎంతమంది విమర్శించినా.. వారి జీవనశైలిని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకున్నారు. జీవనోపాధి ఎక్కడ ఉంటే అక్కడికి తరలి వెళ్తారు. యూదుల కుటుంబాల్లో తల్లిదండ్రులు విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. ఎలాంటి వైఫల్యాలు ఎదురైనా.. వాటిని కట్టుకొని ముందుకు వెళ్లేలా చిన్నప్పటి నుంచే శిక్షణ ఇస్తారు. విజయం ఎలా సాధించాలో పలు రకాలుగా వారికి నేర్పుతూ ఉంటారు.యూదుల గురించి ఒకరి ద్వారా ఒకరు తెలుసుకున్న తర్వాత తమ మనుగడను కాపాడుకోవాలని ఎన్నో రకాలుగా పోరాటాలు చేస్తూ ఉంటారు. వీరిలో అత్యంత ప్రతిభావంతులు అయి ఉండడం వల్ల పరిశోధన రంగంలో విజయవంతం కావడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారు. ఈ విధంగా యూదులు విజయం కోసం ఎక్కువగా శ్రమించి ప్రపంచంలో ప్రత్యేకంగా నిలుస్తారు. అందుకే వారికి ఎక్కువగా నోబెల్ బహుమతులు వస్తుంటాయి.

## పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు

# 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

**విజయవాడ, అక్టోబరు 16, లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యాన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి.ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# పాలిటిక్స్ లోకి షర్మిళ కుమారుడి ఎంట్రీ..


**కడప, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

ప్రతి రాజకీయ నాయకుడు తన వారసత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే రాజకీయం అంటే గౌరవంతో కూడిన ఒక రకమైన వ్యాపారం కూడా. అయితే బడా నాయకుల వారసత్వం విషయంలో పెద్దపెద్ద కుటుంబాల మధ్య గొడవ జరగడం అనేది సర్వసాధారణం. అటువంటి పరిస్థితి వైయస్ రాజశేఖర్ రెడ్డికుటుంబానికి ఎదురైంది. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని కూడా అలంకరించారు. మరోవైపు కుమార్తె షర్మిల సైతం తెలంగాణలో తండ్రి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. వర్కౌట్ కాకపోవడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు తీసుకున్నారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డితో విభేదిస్తూ ముందుకు సాగుతున్నారు షర్మిల.మొన్న ఆ మధ్యన షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని తన వెంట తీసుకొచ్చారు. దీంతో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం ప్రారంభం అయింది. దానిపై షర్మిల మాట్లాడుతూ కచ్చితంగా రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని తేల్చి చెప్పారు. వస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు తన కుమారుడు అని ప్రకటించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్మోహన్ రెడ్డి అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. షర్మిల కుమారుడికి ఆ అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా రోజులపాటు వాదనలు కొనసాగాయి. మీడియాలో డిబేట్ లు కూడా జరిగాయి.రాజశేఖర్ రెడ్డి వారసత్వం విషయంలో షర్మిల నుంచి తనకు సవాళ్లు ఎదురవుతాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఇప్పటికే పొలిటికల్ గా ఆమె చాలా డామేజ్ చేశారు. వారసత్వ రాజకీయాల విషయానికి వచ్చేసరికి షర్మిల కుమారుడు రాజారెడ్డి తెరపైకి వస్తే.. తన రాజకీయ వారసత్వం కనుమరుగవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తన కుమార్తెలను రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటపడలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉండాలని ఆయన కోరుకుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పైగా కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఇది కొత్త కాదు. గతంలో చాలామంది నేతలు ఇలానే వచ్చారు.వచ్చే ఎన్నికల్లో కడప నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తారని ప్రచారం ఉంది. ఆయనకు బదులు జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీ చేయిస్తారని సోషల్ మీడియాలో అయితే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి కుమార్తెల గురించి సమాచారం ఇప్పుడు బయటకు వచ్చినా సందర్భాలు లేవు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు చదువు పూర్తి చేసుకుని లండన్ లోనే ఉంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆ కుటుంబంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుదు. కేవలం రాజకీయ వేదికలపై కనిపించేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఆ ఇంటి మహిళలు బయటకు వచ్చారు. రాజకీయాల్లో కనిపిస్తున్నారు. ఇప్పుడు వారసత్వ రాజకీయం పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి కుమార్తెల పేరు వినిపిస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

# ఆర్థిక రాజధానిగా వైజాగ్

**విశాఖపట్టణం, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

జకీయంగా కొందరికి అరుదైన అవకాశాలు వస్తుంటాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కొందరికి అనూహ్యంగా మంత్రి పదవులు దక్కాయి. అటువంటి వారిలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఒకరు. కీలకమైన ఐటి, పరిశ్రమల శాఖను దక్కించుకున్నారు. తన సమర్థతను నిరూపించుకోగల గొప్ప అవకాశం లభించింది. కానీ పదవిలో ఉన్నప్పుడే కాదు.. దిగిపోయిన తరువాత కూడా ఆయన చేస్తున్న ప్రకటనలు దిగజారుడుగా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆయన వినోదాన్ని పంచే నేతగా మిగిలిపోయారు. తన పదవీకాలంలో శాఖపరమైన ప్రగతి కంటే.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను ఎద్దేవా చేసేందుకే అన్న రీతిలో వ్యవహరించారు.అయితే ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. పరిశ్రమల శాఖను టీజీ భరత్ చూస్తున్నారు. అయినా సరే లోకేష్ వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఢిల్లీ, ముంబై తదితర నగరాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకొస్తున్నారు. విశాఖను ఐటీ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నిన్ననే విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అయితే లోకేష్ లో ఒక విజినరీ కనిపిస్తోంది. రాజకీయ విమర్శలను పక్కన పెడితే.. 16 నెలల కాలంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు విశాఖ జిల్లాకు వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరిన్ని రాబోతున్నాయి. భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. జనాభాతో పాటు వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఆ సమయంలో ఫ్లై ఓవర్లు నిర్మించడం కాదు.. ఇప్పుడే మొదలుపెట్టి పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు



వచ్చే సమయానికి విశాఖలో మౌలిక వసతులు కల్పించాలన్నది లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. అందులో భాగంగా క్లీన్ సిటీని టార్గెట్ చేసింది విశాఖ నగర పాలక సంస్థ. తెలంగాణకు హైదరాబాద్ ఏ విధంగా గుండెకాయ వంటిదో.. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ రాజధానిగా మార్చేందుకు లోకేష్ ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి మాత్రం ఇప్పుడు వర్క్ అవుట్ అయ్యేలా ఉంది. తనకు వచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

### విశాఖకు కాగ్నిజెంట్...

గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్. రవి కుమార్ నవంబర్‌లో విశాఖపట్నం పర్యటించనున్నారు. తమ కొత్త క్యాంపస్‌ను ఆయన ఫైనల్ చేసే అవకాశం ఉంది. డెలవప్‌మెంట్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ హబ్‌గా విశాఖపట్నంను బలోపేతం చేసేందుకు ఈ చర్య భాగంగా, కంపెనీ రూ.1,583 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8,000 ఉద్యోగాలు లభిస్తాయి. కాగ్నిజెంట్, భారతదేశంలో 3.36 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సర్వీసెస్ కంపెనీలలో ఒకటి. ఈ కొత్త క్యాంపస్ కపులుప్పాడ ఎ హిల్స్‌లో 22 ఎకరాల్లో డెవలప్ అవుతుంది. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేసి, 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొదటి దశలో 800 మంది సిబ్బందిని తాత్కాలిక ఫెసిలిటీలో ఏర్పాటు చేసి, 2026 ప్రారంభంలో ఆపరేషన్స్ మొదలుపెట్టనున్నారు. అయితే, డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముందుగా డిసెంబర్‌లో ప్రారంభించడం ద్వారా, స్థానిక టాలెంట్‌ను త్వరగా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. విశాఖపట్నంలో ఈ క్యాంపస్ మా భారతీయ విస్తరణలో ముఖ్యమైన మైలురాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ఈ నగరం అందుబాటులో ఉన్న టాలెంట్, బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖమా వ్యూహానికి సరిపోతుంది," అని సీఈఓ రవి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు ంఎ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి, గ్లోబల్ క్లయింట్లకు సేవలు అందజేయనుంది. విశాఖపట్నం ఎ సెక్టర్ కు మంచి రోజులు వచ్చాయి. గూగుల్ , టీసీఎస్ వంటి కంపెనీలు డేటా సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నాయి. సిఫీకి శంకుస్థాపన జరుగుతోంది. కాగ్నిజెంట్ విస్తరణతో పాటు, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి టైర్-1 నగరాల నుంచి టైర్-2లకు మొబిలిటీ పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు అంచనా. "ఈ పెట్టుబడి ప్రాంతీయ వృద్ధిని ఇంధనపోస్తుంది. విజయవాడ, తిరుపతిలో 22 లక్ష చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉన్నాయి," అని మంత్రి లోకేష్ ఇంతకు ముందే ప్రకటించారు. కాగ్నిజెంట్ ఔయాఆంఖి-100లో భాగం. రవి కుమార్ 2023 జనవరి నుంచి సీఈఓగా బాధ్యతలు చూస్తున్నారు. ఈ పర్యటనతో ఆంధ్రప్రదేశ్ ఎ రంగం మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# 22 ఏ కిందకు ఎకరాల భూమి

# అమ్మకోలేరు..వాడుకోలేరు

**ఏలూరు, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# గేమ్ ఛేంజర్ గా విజయ్...



**చెన్నై, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి తమిళ సుప్రసిద్ధ నటుడు తమిళనాడు రాజకీయాలను శాసించే పరిస్థితి కనిపిస్తోంది. ఆయన ఏర్పాటు చేసిన టీవీకే కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మధురై నుంచి మొదలు పెడితే చెన్నై వరకు ఆయన నిర్వహించిన సభలకు భారీగా జనం వచ్చారు. దీంతో అక్కడ అధికార పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. దీనికి తోడు వారంతా కూడా విజయ్ పార్టీ మీద విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఇది ఇలా ఉండగానే కరూర్ ఘటన జరిగింది. దీంతో విజయ్ మీద అధికార పార్టీ విమర్శలు చేయడం మొదలుపెట్టింది. రాజకీయంగా తొక్కే ప్రయత్నాన్ని విజయవంతంగా చేసింది.ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అనే సిద్ధాంతాన్ని నమ్మిన విజయ్.. తనమీద జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. కరూర్ ఘటనలో తన ప్రమేయం లేకపోయినప్పటికీ ఇబ్బంది పెడుతున్నారని.. పార్టీని అనవసరంగా విమర్శిస్తున్నారని అతడేకంగా సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. దీంతో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.. కరూర్ ఘటనపై తమిళనాడు ప్రభుత్వంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని తప్పు పట్టింది. ఇదంతా కూడా రాజకీయ కక్షతో చేస్తున్నారని ప్రశ్నించింది. కరూర్ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కేంద్ర దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. అంతేకాదు ఈ వ్యవహారం మొత్తాన్ని కూడా సిబిఐ మాత్రమే చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీవీకే పార్టీ అధినేత విజయ్ కి కాస్త ఉపశమనం లభించింది.గత నెల 27న కరూర్ ప్రాంతంలో తమిళ వెట్రి కట్చి అధినేత విజయ్ కరూర్ ప్రాంతంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్ కు భారీగా జనం వచ్చారు. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది. ఆ ప్రమాదంలో 41 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోయిన నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. తమిళనాడు అధికారులు దర్యాప్తు చేయడం పట్ల విజయ్, ఇతర నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ ఆంజరియా తో కూడిన ధర్మసనం తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది. విజయ్ కోరినట్టుగానే సిబిఐతో ఈ కేసును విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో తమిళనాడు రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరించిన ఆధారాలను సిబిఐ కి అప్పగించాలని పేర్కొంది.. ఈ ఘటనలో నిజాలను వెలికి తీసి.. ప్రజల ముందు ఉంచాలని.. సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.సుప్రీంకోర్టు దాకా ఈ కేసును తీసుకువెళ్లడంలో టీ వీ కే కార్యదర్శి బుస్సి ఆనంద్ కీలక పాత్ర పోషించారు. ఆయన విజయ్ కి నమ్మినబంటు లాగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమవుతున్నారు. ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు కావడంతో.. రాజకీయ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంతటి కష్టకాలంలో విజయ్ అంతటి ధైర్యంతో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఆనంద్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సుప్రీంకోర్టు టీవీ కేకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజం బయటపడుతుందని.. డీఎంకే పార్టీ చేసిన దారుణం వెలుగులోకి వస్తుందని ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రధాని టూర్ కు అంతా రెడీ

**కర్నూలు, అక్టోబరు 14, లక్ష్యం న్యూస్**

: ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన నేపథ్యంలో, ఈ నెల 16న కర్నూలు జిల్లాలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. శ్రీశైలం దర్శనం అనంతరం, నన్నూరులో ఏర్పాటు చేసిన సభకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను కేటాయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను నిర్దేశిత మార్గాల్లో మళ్లించి, రద్దీ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా ఏర్పాట్లు, క్రౌడ్ కంట్రోల్ పై అధికారులకు సూచనలు అందాయి.భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆయన పర్యటిస్తారు.. ముందుగా శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని.. అనంతరం ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ క్రమంలో ఈ నెల 16న ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు దగ్గర ప్రధానమంత్రి సభ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రద్దీ నియంత్రణలో భాగంగా వాహనాలను దారి మళ్లించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రధాని సహా ఈ కార్యక్రమానికి హాజరయ్యే వీఐపీల భద్రతా చర్యలకు అనుగుణంగా నిబంధనలు అమలు చేస్తున్నారు. కర్నూలులలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రధాని సభకు వచ్చే వాహనాలను మళ్లించనున్నారు.1) ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం ఏరియాల నుండి వచ్చే వాహనాలను నాగాలాపురం దగ్గర ట్రాఫిక్ మళ్లిస్తారు. బస్తిపాడు, చిన్న టేకూరు , తడకన పల్లి మీదుగా నన్నూరు రాగమయూరి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.2) డోన్, ప్యాపిలి, తుగ్గలి, పత్తికొండ ఏరియాల నుండి వచ్చే వాహనాలు నేషనల్ హైవే కు వచ్చి తడకన పల్లి మీదుగా నన్నూరు రాగమయూరి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.3) కర్నూలు మీదుగా నుండి వచ్చే వాహనాలు నన్నూరు టోల్ గేట్ దాటి తర్వాత రాగమయూరి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.4) నంద్యాల , ఆళ్ళగడ్డ, బనగానపల్లె ఏరియాల నుంచి వచ్చే వాహనాలు నంద్యాల రోడ్డు లో వచ్చి రాగమయూరి పార్కింగ్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రదేశానికి చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే వాహనాలను ఏవిధంగా పార్కింగ్ ప్రదేశాలకు మళ్ళింపు చేయాలనే విషయాలపై చర్చించి పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. నియోజక వర్గాల వారిగా కేటాయించిన పార్కింగ్ ఏరియాలలో వారి వాహనాలను పార్క్ చేసుకునే విధంగా చేయాలన్నారు. పార్కింగ్ ఏరియాలలో ఇండికేషన్ సైన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అఫిషియల్స్‌కు నెంబర్ 2 పార్కింగ్ ఏరియాను కేటాయించామన్నారు. ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి, వీఐపీ కాన్వాయ్ రూట్, ఏయే నియోజక వర్గాల నుంచి ఎంత మంది ప్రజలు వస్తున్నారని, క్రౌడ్ కంట్రోల్ ఏవిధంగా చేయాలనే విషయాల గురించి బందోబస్తు వివరాల గురించి, జియోగ్రాఫికల్ మ్యాప్ ను చూపిస్తూ వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. ప్రతి సెక్టార్ ఇంఛార్జ్ పోలీసు ఉన్నతాధికారులకు, లైజనింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. వీవీఐపీల పార్కింగ్, గ్యాలరీల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిఒకరూ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO